ప్రజాశక్తి

శుక్రవారం 17 నవంబర్ 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా







కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్‌సి కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్

సామాజిక న్యాయం కోసమే కుల గణన

రాష్ట్ర ఎస్‌సి కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : రాష్ట్రంలో సామాజిక న్యాయం, అసమానతల తొలగింపునకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కుల గణన సర్వే చేపట్టిందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లాలో ఈనెల 27 నుంచి కుల గణన ప్రారంభం కానున్న నేపథ్యంలో బుధవారం స్థానిక జడ్పీ కన్వెన్షన్ హాల్లో కుల గణన సర్వేపై రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు తదితర ప్రజా ప్రతినిదులతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర కుల సంఘాల నాయకులు పాల్గొని కుల గణన సర్వేపై తమ సలహాలు, సూచనలు తెలియజేశారు. ఈసందర్భంగా విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ అర్హత కలిగి ఉండి సంక్షేమ, అభివద్ధి ఫలాలు అందని వారిని గుర్తించి, వారికి లబ్ధి చేకూర్చడమే ఈ కుల గణన ముఖ్య ఉద్దేశం అన్నారు. వెనుకబడిన కులాలకు న్యాయం జరగాలంటే కుల గణన సర్వే ఎంతో అవసరమని, తద్వారా జనాభాలోని అన్ని కులాలు, వర్గాల వారికి అభివద్ధి ఫలాలు దామాషా పద్ధతిలో అందడానికి అవకాశం ఉందన్నారు. వెనుకబడిన కులాలలో చాలామంది తమ కూలి పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్తూ ఉంటారని, కుల గణన సర్వే నిమిత్తం గ్రామాలకు వెళ్లిన సిబ్బందికి అటువంటి కుటుంబీకులు అందుబాటులో లేకపోవడం వల్ల సర్వేలో చేర్చడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అన్నారు. ఇటువంటి సమస్యలను అధికారులు దష్టిలో పెట్టుకోవాలని ఆయన (మిగతా 6లో)

లంక భూములకు పట్టాలు రెడీ



- 5,888 మంది సాగుదారులకు ప్రయోజనం
- 3,383 ఎకరాల పంపిణీకి సన్నాహాలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

లంక భూములు సాగుచేస్తున్న రైతులకు పట్టాలు పంపిణీ చేసేందుకు కృష్ణాజిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే సాగు దారుల గుర్తింపు సర్వే ప్రక్రియను పూర్తి చేసింది. జూలైలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో లంక భూములకు పట్టాలు పంపిణీ చేయాలని తీర్మానించారు. ఈనేపథ్యంలో తాజాగా పట్టాల పంపిణీకి అధికారులు ఏర్పాట్లు చేశారు. సాగుదారులకు ఈభూములపై హక్కులు ఏర్పడితే పంట రుణాలు తీసుకునే వెసులుబాటుతోపాటు ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్టపోయిన పంటలకు పరిహారం, బీమా సదుపాయాలు అందుతాయి.

కృష్ణానదిపై ఎగువన ప్రాజెక్టులు నిర్మించక ముందు నదికి వచ్చిన వరదల్లో ఒండ్రుమట్టి కొట్టుకు వచ్చి నదీ గర్భంలో కొన్నిచోట్ల మేట వేసింది. సాగుకు అనుకూలంగా సారవంతంగా ఉండడంతో వాటిని దశాబ్దాలుగా పేదలు సాగు చేసుకుంటున్నారు. కృష్ణా నది పరీవాహక ప్రాంతంలోని వేలాది ఎకరాల లంక భూముల్లో వందలాది కుటుంబాలు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయి. గతంలో సాగుదారులకు లంక భూములను ప్రభుత్వం లీజుకు ఇచ్చేది. ఆ లీజు ఆధారంగా బ్యాంకులు వ్యవసాయ రుణాలు ఇచ్చేవి. అయితే గత 20 ఏళ్ల నుంచి లంక భూములకు లీజు ఇచ్చే ప్రక్రియను ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో సాగుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈభూములపై హక్కులు కల్పించాలని లంక గ్రామాల రైతులు ఆయా నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు, అధికారులను కలిసి అనేక వినతిపత్రాలు అందించారు. ఈనేపథ్యంలోనే డెల్టాలోని లంక భూములకు డి-పట్టాలిస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించింది. ఇందుకు సంబంధించి 2022 డిసెంబర్ 30న జిఒ ఎంఎస్ నంబర్ 799ను విడుదల చేసింది. లంక భూముల గుర్తింపునకు కసరత్తును జిల్లా యంత్రాంగం పూర్తి చేసింది. లంక భూముల అనుభవదారులకు గుర్తింపు సర్వే నిర్వహించింది. 5,888 మంది రైతులు 3,382.579 ఎకరాలను సాగు చేస్తున్నారని గుర్తించింది. ఈనేపథ్యంలో అవనిగడ్డ నియోజకవర్గంలోని 14 గ్రామాల్లో 2,781 మంది రైతులకు 1726.339 ఎకరాలకు పట్టాలు పంపిణీ చేయనున్నారు. పామర్రు నియోజకవర్గంలోని ఐదు గ్రామాల్లో 2,991 మంది రైతులకు 1,447.730 ఎకరాలను పంపిణీ చేస్తారు. అలాగే మచిలీపట్నం నియోజకవర్గంలోని రెండు గ్రామాల్లో 116 మంది రైతులకు 208.510 ఎకరాలను పంపిణీ చేసేందుకు జిల్లా అధికారులు సన్నాహాలు చేశారు.

మూడు కేటగిరీలు ఇలా...

కృష్ణా కరకట్టకు దగ్గరగా ఉండి వరద వచ్చినా కొట్టుకుపోని భూమిని ఎ కేటగిరీలో, దీనికి అనుకుని కొంత నదిలోకి ఉన్న భూమిని బి కేటగిరీలో, వరదలు వస్తే పూర్తిగా మునిగిపోయే భూమిని సి కేటగిరీలో చేరుస్తున్నారు. ఎ, బి కేటగిరీలకు సంబంధించి డి-పట్టాలను ప్రభుత్వం మంజూరు చేయనుంది. సి కేటగిరీలోని భూములకు ఐదేళ్లపాటు లీజు పట్టాలు ఇవ్వనుంది. జిల్లాలోని మచిలీపట్నం, చల్లపల్లి, తోట్లవల్లూరు, పమిడిముక్కల, ఘంటసాల, మోపిదేవి, నాగాయలంక, అవనిగడ్డ, కోడూరు మండలాల్లోని 21 గ్రామాల్లో లంక భూములు ఉన్నట్లు గుర్తించారు. జిల్లాలో అత్యధికంగా తోట్లవల్లూరు మండలంలో, ఆ తర్వాత స్థానంలో మోపిదేవి మండలంలో లంక భూములు ఉన్నాయి. ఈ భూములు సాగు చేసే రైతులకు ప్రభుత్వం హక్కులు కల్పిస్తే వ్యవసాయానికి అవసరమైన పంట రుణాలను బ్యాంకుల నుంచి తీసుకునే అవకాశం లభిస్తుంది.

పింక్ టాయిలెట్లకు శ్రీకారం

- పైలెట్ ప్రాజెక్టు కింద తొలి ప్రయోగం
- నేడు బెంజిసర్కిల్‌లో ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళల కోసం ప్రత్యేకంగా చేపట్టిన పింక్ టాయిలెట్లను శుక్రవారం ప్రారంభించనున్నారు. నిర్మాణ పనులు పూర్తి అయి సుమారు నాలుగు మాసాల అనంతరం దీనిని ప్రారంభిస్తుండటం గమనార్హం. నగరంలో సరికొత్త మరుగుదొడ్ల నిర్మాణాలకు గతంలో విఎంసి శ్రీకారం చుట్టింది. స్వచ్ఛ సర్వేక్షలో భాగంగా వీటిని అందుబాటులోకి తేవాలని నిర్ణయించారు. పింక్ టాయిలెట్ల పేరుతో ఈ మరుగుదొడ్లను నిర్మించాలని నిర్ణయించారు. ప్రత్యేకించి మహిళలకు పరిశుభ్రమైన మరుగుదొడ్లు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో వీటికి రూపకల్పన చేపట్టారు. తొలుత పైలెట్ ప్రాజెక్టు కింద ఒక దానిని అందుబాటులోకి తేవాలని ఆలోచనలు చేశారు. అనంతరం మరిన్ని మరుగుదొడ్లను నిర్మించాలని భావించారు. అందులో భాగంగా మొదటగా బెంజిసర్కిల్‌లో దీని నిర్మాణం చేపట్టారు. సుమారు రూ.25లక్షల వ్యవయంతో దీనిని నిర్మించారు. మరో వైపు ఇలాంటి నిర్మాణాలు నగరంలో పలు ప్రాంతాల్లో నిర్మించాలని భావించారు. మహిళలు, బాలికల సంఖ్య గణనీయంగా ఉండేం అవకాశం ఉన్న ప్రాంతాలలో వీటిని అందుబాటులోకి తేవాలని ఆలోచనలు చేశారు. మహిళా ప్రయాణికులు, నగరంలోని స్త్రీలు, బాలికలు, రోజు వారీ పనుల నిమిత్తం నగరానికి వచ్చే స్త్రీలను దృష్టిలో ఉంచుకొని పరిశుభ్రమైన గులాబి మరుగుదొడ్లు అందుబాటులోకి తేవాలనేది విఎంసి లక్ష్యం. దీని కోసం ప్రత్యేకంగా సర్వే కూడా చేపట్టారు. అయితే నిర్మాణాలకు రంగు విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకున్నారు. బాలికలు, మహిళలు సులుభంగా గుర్తించే విధంగా ఈ టాయిలెట్ల నిర్మాణాలు ఉండాలని భావించారు. దీని కోసం గులాబి రంగును ఉపయోగించాలని నిర్ణయించారు. అంతేకాకుండా ఈ మరుగుదొడ్లను ఉచితంగా నిర్వహించనున్నారు. ఎలాంటి రుసుం చెల్లించాల్సిన అవసరం లేకుండా మహిళలు, బాలికలు ఫ్రీగానే మరుగుదొడ్ల సౌకర్యాన్ని ఉపయోగించుకునే విధంగా విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోనున్నారు. టాయిలెట్లలో అపరి శుభ్రమైన వాతావరణం లేకుండా ఎప్పటికప్పుడు క్లీనింగ్‌కు చర్యలు చేపట్టనున్నారు. తగినంత నీటి సరఫరా, లైటింగ్, దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గది, యుక్తవయస్సులోని బాలికలకు వాష్‌రూమ్ వసతి తదితర సౌకర్యాలను అందుబాటులోకి తేనున్నారు.



బస్ స్టాప్‌లకు సమీపంలో నిర్మాణాలు

అంతేకాకుండా ప్రతి టాయిలెట్‌లో శానిటరీ న్యాప్‌కిన్‌లను సురక్షితంగా పారవేయడానికి ఉపయోగించే ఇన్సినరేటర్ సౌకర్యం కూడా కల్పించనున్నారు. వీటితో పాటుగా శానిటరీ నాప్‌కిన్‌ల కోసం వెండింగ్ మెషీన్లను ఏర్పాటు చేయనున్నారు. పిల్లల తల్లుల కోసం ప్రత్యేకంగా చిన్నారులకు పాలిచ్చేందుకు అనుకూలంగా ఉండే ఫీడింగ్ ఏరియాను కూడా సిద్ధం చేయనున్నారు. ప్రయాణ సమయాల్లో మహిళలు బస్సుల కోసం వేచి ఉన్నప్పుడు కూర్చుని ఆశ్రయం పొందేందుకు వీలుగా బస్ స్టాప్‌లకు సమీపంలోనే ఈ టాయిలెట్లను నిర్మించనున్నారు. అందులో భాగంగా తొలుత బెంజి సర్కిల్‌ను ఎంచుకున్నారు. బెంజి సర్కిల్ నుంచి ఏలూరు వెళ్లే మార్గంలో రెండో ఫ్లైఓవర్ కింద దీనిని నిర్మించారు.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వాస్పత్రుల్లో వసతులు

వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యాధునిక వైద్య సదుపాయాలతోపాటు అన్ని మౌలిక వసతులను కల్పిస్తున్నామని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ యం.టి.కృష్ణబాబు తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణంలో ఎస్‌యంసి డాక్టర్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.80 లక్షల వ్యయంతో నిర్మించనున్న క్యాంటీన్ భవన నిర్మాణానికి గురువారం ఎం.టి.కృష్ణబాబు, జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చి కార్పోరేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను తిర్చీదిద్దినట్లు తెలిపారు. ప్రభుత్వం వైద్యులకు అందిస్తున్న ప్రోత్సహక నగదు దాదాపు 80 లక్షల రూపాయలతో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణంలో డాక్టర్ ట్రస్ట్ క్యాంటీన్ నిర్మాణం ఏర్పాటు చేసేందుకు ముందుకురావడంతో అవసరమైన స్థలాన్ని కేటాయించినట్లు చెప్పారు. కలెక్టర్ ఎస్ డిల్లీరావు (మిగతా 6లో)



శంకుస్థాపనలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు, కలెక్టర్ ఎస్.డిల్లీరావు తదితరులు

టర్నోవర్‌లో కెడిసిసికి ప్రథమ స్థానం

చైర్మన్ తాతినేని పద్మావతి

ప్రజాశక్తి-గంపలగూడెం: టర్నోవర్‌లో కెడిసిసి బ్యాంకు జిల్లాలో టాప్‌లో ఉందని ఉమ్మడి కృష్ణాజిల్లా కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తాతినేని పద్మావతి అన్నారు. గురువారం నూతనంగా 1.75 కోట్లతో నిర్మించిన బ్యాంకు భవనాన్ని తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణనిధితో పాటు ఆమె పాల్గొని ప్రారంభించారు. వివిధ విభాగాలు ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో మాట్లాడారు. ఏడాదికి 374 కోట్లు టర్నోవర్ చేసి జిల్లాలో ప్రథమ స్థానాన్ని పొందినట్లు తెలిపారు బ్యాంకు ఖాతా వివరాలు కోస్తే 20 వేలకు పైగా ఉన్నారని వివరించారు. ఈ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే రక్షణ నిధి నిరంతర కృషిగా చెప్పారు. బ్యాంకు సిబ్బంది, అన్ని సహకార సంఘాల సమన్వయ కషితో ఈ బ్యాంకు దినదిన అభివృద్ధి చెందుతుందని తెలిపారు. జిల్లా సీఈవో శ్యామ్ మనోహర్ మాట్లాడుతూ, దీర్ఘకాలికంగా అద్దె భవనాల్లో ఇబ్బంది పడ్డారని ఇకనుండి ఉద్యోగ అవసరతలకు తగ్గట్టుగా, భవనం సమకూర్చటం సంతోషం అన్నారు. ఈ ప్రాంత రైతులు ఈ బ్యాంకు సేవలను వినియోగించుకోవాలన్నారు. ఇతర బ్యాంకులతో పోలిస్తే అన్ని సౌకర్యాలు ప్రజలకు అందిస్తున్నట్లు తెలియజేస్తూ, బ్యాంకు ప్రాంగణంలోనే ఏటీఎం సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల చైర్మన్లు, సీఈవోలు, చీఫ్ మేనేజర్ తెనాలి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న పద్మావతి, రక్షణనిధి



నిరసన తెలుపుతున్న పెన్షనర్లు

ఇపిఎఫ్ పెన్షనర్ల నిరసన

ప్రజాశక్తి-విజయవాడ: ఎఐసిసిఇపిఎఫ్‌పిఎ, ఎపిఆర్‌పిఎ రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు గురువారం నగరంలోని విజయాటాకీస్ సెంటర్‌లోని పిఎఫ్ ఆఫీసు వద్ద ఇపిఎఫ్ పెన్షనర్ల విద్రోహ దినం కార్యక్రమం జరిగింది. ఆల్ ఫెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానుద్దేశించి ఎపిఆర్‌టిఎ యూనియన్ జిల్లా అధ్యక్షులు వి జీవరత్నం, జిల్లా నాయకులు టి ప్రభుదాస్ మాట్లాడుతూ...ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని అన్నారు. కేంద్రంలో బిజెపి- నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన ఈ పదేళ్ల కాలంలో పెన్షనర్ల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. దీంతో పెన్షనర్లు పలు రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా కనీస పెన్షన్ రూ. తొమ్మిది వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఆరు మాసాలకొక సారి డిఎ ఇవ్వాలన్నారు. పెన్షనర్లందరికీ ఉచిత వైద్యం సదుపాయం కల్పించాలని, అందరికీ హైరాష్షన్ సదుపాయం కల్పించాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి టి శ్రీనివాసరావు, జిల్లా ట్రెజరర్ వి రాజేశ్వరరావు, బిడిఆర్ రెడ్డి పాల్గొన్నారు.

యువత 'మత్తు'కు బానిస కావొద్దు

ప్రజాశక్తి-విజయవాడ: నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా విజయవాడలోని శ్రీ షైక్ కుషాల్ దాస్ జీవన్ దాస్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు 'మాదక ద్రవ్యాల నిర్మూలనలో బాలలు/ యువత పాత్ర' అనే అంశంపై ఉపన్యాస (స్పీచ్) పోటీలను నిర్వహించారు .ఈ సందర్భంగా నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ యం డి వసంత కుమారి మాట్లాడుతూ యువత అంటే అందరికి ఆదర్శంగా నిలవాలి అని, మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాల ప్రభావం బాలలు పై ఎక్కువగా ప్రభావం చూపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ డి విజయరాణి, పాఠశాల ప్రధానిపాద్యాయులు బి ఆశారాణి, రాఘవులు పాల్గొన్నారు.



నేటి నుంచి అన్నప్రసాదం వితరణ

ప్రజాశక్తి-భవానీపురం: ఈనెల 17వ తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకూ దాదాపు 50 రోజుల పాటు అయ్యప్ప స్వాములకు, భవానీలు, శివ స్వాములకు ప్రతి నిత్యం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టినట్లు గొల్లపూడికి చెందిన వ్యాపారవేత్త సూరే శ్రీ రాజశేఖర్‌స్వామి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. గొల్లపూడి హోల్‌సేల్ కమర్షియల్ కాంప్లెక్స్ పక్కన, బైపాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన ప్రత్యేక చలువ పందిళ్లలో ప్రతిరోజూ మధ్యాహ్నం 12.30 నుండి 2.30 గంటల వరకు అన్నప్రసాద వితరణ జరుగుతుందని పేర్కొన్నారు.



వ్యాసరచనలో నాగార్జున విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తిరువూరు: శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆచార్యదేవో భవ అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో తమ విద్యార్థులు సత్తా చాటారని తిరువూరు నాగార్జున ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ కె.నరసింహారావు తెలిపారు. మండల స్థాయిలో తస్లీమ ద్వితీయ, పవిత్ర తన్మయి తృతీయ స్థానంలో నిలిచారన్నారు. పాఠశాల స్థాయిలో ఎం.కృతి, కె.దీక్షిత, ఎస్.కె.నజీమా, బి.మనోజ్‌కుమార్ విజేతలుగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను గురువారం ప్రిన్సిపాల్‌తో పాటు కరస్పాండెంట్ వి.నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ ఆర్.సురేష్, డైరక్టర్స్ శేషగిరిరావు, డి.హనుమంతురావు, టి.సూరిబాబు అభినందించారు.



'అందరికీ అర్థమయ్యేలా రచనలు ఉండాలి'



ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: అమెరికాలో ఉన్న తెలుగు వారు మన సాంప్రదాయాలను పరిరక్షించుకుంటూ మెరుగైన జీవనాన్ని కొనసాగిస్తున్నారని రచయిత బోడి ఆంజనేయరాజు అన్నారు. గురువారం సాయంత్రం ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో గ్రంథాలయం వారోత్సవాలలో భాగంగా రమ్యభారతి సాహిత్య వేదిక, జిఆర్‌కె పోలవరపు సాంస్కతిక సమితి సంయుక్త నిర్వహణలో నాకు నచ్చిన నా కథ/కవిత అంశంపై జరిగింది. ఈ సదస్సులో ఆంజనేయ రాజు అమెరికాలో సాంస్కతిక పర్యాటకానుభవాలు ప్రత్యేక ప్రసంగం చేస్తూ అమెరికా లో తెలుగువారు తమ పిల్లలకు తెలుగు పద్యాలను, శతకాలను, కీర్తనలు నేర్పించడం అభినందనీయం అన్నారు. తాను నాటా, తానా, లాటా నిర్వహించిన తెలుగు వారి జాతీయ సమావేశాలలో పాల్గొనే అదృష్టం కలిగింది అన్నారు. ఈ సభలలో సాహిత్యానికి, నాటకానికి ప్రాధాన్యత నివ్వకపోవడం శోచనీయమన్నారు. యువతను ఆకర్షించే ప్రయత్నం జరిగింది అన్నారు. రహదారికి ఇరువైపులా పచ్చదనం, పరిశుభ్రతకు ప్రాధాన్యత నిస్తారని, మనం వారిని అనుసరిస్తే బాగుంటుందన్నారు. హిందూ దేవాలయాలలో మన పండుగలను సాంప్రదాయ రీతిలో తెలుగు వారందరూ కలిసి చేస్తారని అన్నారు. గౌరవ ప్రదమైన వత్తి, ఉద్యోగాలలో, రాజకీయాలలో తెలుగువారు ముందున్నారని అన్నారు. నాకు నచ్చిన నా కథ/కవిత గా నాగిశెట్టి, కందికొండ రవికిరణ్, పొన్నాడ సత్యప్రకాష్, కష్ణారావు, పాణిగ్రాహి రాజశేఖర్, తేజస్వి, హర్షిత, సింహాద్రి వాణి తమ రచనలను వినిపించారు. గోళ్ల నారాయణరావు ప్రసంగిస్తూ అందరికి అర్థమయ్యే రచనే చిరస్థాయిగా ఉంటుంది అన్నారు. సిహెచ్ శర్మ, గుమ్మా సాంబశివరావు, వెన్నెలా వల్లభరావు పాల్గొన్నారు. రమ్యభారతి అధ్యక్షులు చలపాక ప్రకాష్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ: రాణిగారితోటలో కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం మెడికల్ క్యాంప్ నిర్వహించి, కళ్ల జోళ్లు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్, టిడిపి నాయకులు కేశినేని చిన్ని మాట్లాడుతూ ప్రజావ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. పేద ప్రజలకు సేవ చేయడానికి కేశినేని ఫౌండేషన్ నిరంతరం ముందుంటుందని టిడిపి నాయకులు కేశినేని చిన్ని పేర్కొన్నారు.

పేకాట రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-కంచికచర్ల

కంచికచర్ల మండలం మున్నలూరు గ్రామంలో గురువారం సాయంత్రం పేకాట ఆడుతున్న ఎనిమిది మంది జూదరులను అదుపులోకి పెట్టుకున్నట్లు స్తానిక ఎస్ఐ పివియస్ సుబ్రహ్మణ్యం తెలిపారు. నందిగామ ఏసిపి కె జనార్దన్ నాయుడు ఆదేశాల మేరకు నందిగామ రూరల్ సిఐ ఐవి నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో పేకాట శిబిరం పై సిబ్బంది తో కలిసి దాడి చేసి జూదరులను పెట్టుకున్నట్లు తెలిపారు. వారివద్ద నుండి 13,190 రూపాయల నగదు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఉపాధి హామీ పనులపై తనిఖీ

ప్రజాశక్తి-వత్సవాయి: జాతీయ ఉపాధి హామీ చట్టంలో అవకతవకలు జరిగితే ఎవరినైనా ఉపేక్షించేది లేదనిడ్వామా పీడీ జె.సునీత అన్నారు. వత్సవాయి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉపాధి హామీ చట్టం 2022-2023 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులకు సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. 25 గ్రామాల్లో సమస్యలను తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్తు అధ్యక్షులు కొలుసు రమాదేవి, జడ్పిటిసి ఏసుపోగు దేవమని,



సర్పంచ్ భూక్యా సీతమ్మ, వత్సవాయి మండల పరిషత్తు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్‌పర్సన్ పూర్ణమ్మ

ప్రజాశక్తి-మైలవరం: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా స్థానిక శాఖ గ్రంథాలయాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాల్లో ఎన్నో విలువైన పుస్తకాలు ఉన్నాయని గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖుల గురించి ఉపన్యాసాలు, వ్యాసరచన పోటీలు విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి నగేష్, బొడ్డపాటి దాసు, నాగార్జున పాల్గొన్నారు. **కంచికచర్ల:** గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరించుకుని గురువారం విద్యార్థులకు 'నేటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు' అనే అంశంపై వక్తత్వ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భవిత స్కూల్ మాస్టర్ ఎమ్.కనకారావు జడ్జిగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి అల్లూరు రామచంద్రుడు, రిటైర్డ్ లైబ్రేరియన్ రంగిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ స్కూల్ లైబ్రేరియన్ ఖయ్యుమ్, ఉర్దూ స్కూల్ హెచ్‌ఎం అహ్మద్ పాల్గొన్నారు. **రెడ్డిగూడెం:** రెడ్డిగూడెం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయోద్యమ నాయకులు అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం, యస్ ఆర్ రంగనాథన్ వంటి మహనీయుల గురించి రెడ్డిగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మశీల వివరించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. **జగ్గయ్యపేట:** జగ్గయ్యపేట గ్రేడ్-1 శాఖ గ్రంథాలయంలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. 'తెలుగు సాహిత్యంలో మానవతా విలువలు' ఒక పరిశీలన అనే అంశంపై టివియస్ఆర్ రామానుజమ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినోద్ కుమార్, శారదా పాల్గొన్నారు. సాయంత్రం సాహితీ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు దోసపాటి నాగేశ్వరరావు, అద్దంకి సుధాకర్, గ్రంథాలయం అధికారి ఆలేటి ప్రభ, బి డి సి నాగమల్లిక.రమేష్, సుజాత, సత్యవతి తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు:** సీనియర్ విద్యార్థులకు క్విజ్, బాలురకు కబడ్డీ, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల బాలికలకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జమలపూర్ణమ్మ, కార్యదర్శి నగేష్ పాల్గొన్నారు.



మైలవరంలో...



కంచికచర్లలో...



జగ్గయ్యపేటలో...

జగనన్న కాలనీలో విద్యుత్ లైన్లు ప్రారంభం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : జగనన్న కాలనీల్లో అన్ని రకాలైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని మచిలీపట్నం నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ తెలిపారు. మచిలీపట్నం రూరల్ మేకావానిపాలెం జగనన్న కాలనీ ఏ బ్లాక్‌లో ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్లను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో నివేశన స్థలాలు పొందిన ప్రతి ఒక్కరూ గృహ నిర్మాణాలు పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువ నాయకుడు పేర్ని కృష్ణమూర్తి, డిప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్ దాదా, మచిలీపట్నం ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా దినేష్

ప్రజాశక్తి ఘంటసాల : కృష్ణాజిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అందె జగదీష్ ఆధ్వర్యంలో అవనిగడ్డ నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా సైకం దినేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. వారితో పాటుగా ఘంటసాల మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆత్కూరి సీతారామరాజు, ప్రధాన కార్యదర్శిగా అక్కల లీలప్రసాద్ నియమితులయ్యారు. కృష్ణాజిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శిగా ఉప్పాల ఉమామహేశ్వర రావు నియమితులయ్యారు. కృష్ణాజిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా చెన్ను రంగారావు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులుగా విశ్వనాథపల్లి సోమేశ్వరరావు నియమితులైనారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ కరీముల్లా ఖాన్, బీసీ నాయకులు వుడతా చిత్తరంజన్ సాయి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు సిద్ధం

- పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవేంద్రరావు


మాట్లాడుతున్న దేవేంద్రరావు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సమగ్ర శిక్షలో కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని లేకుంటే రాబోయే రోజుల్లో సమ్మె చేయడానికి కూడా వెనుకాడ బోమని సమగ్ర శిక్ష పార్ట్ టైం ఇన్ స్ట్రక్టర్స్ రాష్ట్ర అధ్యక్షులు సి హెచ్ యన్ దేవేంద్ర రావు స్పష్టం చేశారు. గురువారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఉద్యోగులు రౌండ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేంద్ర రావు మాట్లాడుతూ సమస్యల పరిష్కరించమని అర్జీలు ఇస్తుంటే కక్ష సాధింపు చర్యల్లో భాగంగా సెప్టెంబర్ , అక్టోబర్ నెలల నుండి వేతనాలు చెల్లించటం లేదన్నారు. ఈ విధమైన విధానాలు ప్రభుత్వం మార్చుకోకుంటే రాబోయే రోజుల్లో సమ్మె చేయడానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. వేతనాలు పెంపుదల అలాగే రెగ్యులర్ గురించి అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూనే ఉన్నామని ,కానీ ప్రభుత్వం మన సమస్యలు పరిష్కరించకపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. ఈ సమావేశంలో పార్ట్ టైం ఇన్ స్ట్రక్టర్ అంకాని శేషుబాబు , ఐ ఆర్ టి నాయకులు యస్ సురేష్ బాబు, సి ఆర్ పి నాయకులు ఏ డి యన్ కిషోర్ , కె రామకృష్ణ , పడమటి నాగరాజు , సి హెచ్ వీర్లంకమ్మ , మహ్మద్ యూనస్ బేగ్, కంప్యూర్ ఆపరేటర్ నాయకులు లేళ్ళ రాజేష్ బాబు పాల్గొన్నారు.

పొదుపు ఖాతాలపై ప్రచారం



ప్రజాశక్తి-తోట్లవల్లూరు : సహకార కేంద్ర బ్యాంకులో ప్రతి ఒక్కరూ పొదుపు ఖాతా తెరవాలని, ఈ ఖాతాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి కీర్తన కల్చరల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో గురువారం మండలంలో కళాజాత నిర్వహించారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వారి ఆధ్వర్యంలో చైర్మన్ మరియు సీఈఓ ఆదేశానుసారంగా నాబార్డ్ వారి సౌజన్యంతో జరుగుతున్న డిజిటల్ ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో గ్రామీణ మరియు పట్టణ ప్రజలకు సహకార కేంద్ర బ్యాంక్ అందిస్తున్న వివిధ రకాల రుణ సౌకర్యాలు పొదుపు ఖాతా కలిగి ఉండడం వలన అనేక లాభాలు పొందవచ్చని జాతాలో వివరించారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, కిసాన్ క్రెడిట్ కార్డు, నగదు రహిత లావాదేవీలు, ఏటీఎం, రూపే, డెబిట్ కార్డ్ వాడకం వల్ల కలిగే లాభాలు తదితర అంశాలపై కళాజాత బందం ద్వారా ప్రచార కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగాహన కలిగించారు. బ్రాంచ్ మేనేజర్ భానుశా , తోట్లవల్లూరు సొసైటీ సీఈవో దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపితోనే సంక్షేమ పాలన సాధ్యం

- ప్రజాప్రతినిధులు, నేతలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ధనవంతుల కోసం పనిచేస్తే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమం అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. గురువారం మండలి పరిధిలోని వేకనూరు గ్రామంలో సచివాలయం వద్ద నిర్వహించిన జగన్ అన్న ఎందుకు కావాలి కార్యక్రమంలో ఎమ్మెల్యే రమేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాకనూరు సచివాలయం పరిధిలో రూ 45.21 కోట్ల రూపాయలతో సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన వైఎస్ఆర్సిపి జెండాని ఎంపీపీ తుంగల సుమతి దేవి ఆవిష్కరించారు. జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష పాల్గొన్నారు. **ప్రజాశక్తి హనుమాన్ జంక్షన్** :రాష్ట్ర ప్రజల సంక్షేమమే ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని మండల అధ్యక్షుడు నక్క గాంధీ అన్నారు. బాపులపాడు మండలం ఆరుగొలను సచివాలయం వద్ద 'ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సంక్షేమ పథకాల బోర్డును నక్క గాంధీ,ఎంపీపీ నగేష్, జడ్పిటిసి గంగాభవాని స్థానిక పార్టీ నాయకులతో కలసి ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికి తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అందించినటువంటి అభి వద్ధి, సంక్షేమ పథకాల మేనిఫెస్టోను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు నక్క గాంధీ, ఎంపీపీ నగేష్, సర్పంచ్ మూల్పురి శ్రీలక్ష్మి,వాస్ ప్రెసిడెంట్, మెరకలపల్లి సురేష్, గ్రామ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : మండలం లోని డోకిపర్రు గ్రామ సచివాలయం వద్ద "పల్లెకు పోదాం" కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల వల్ల లబ్దిపోందిన వారి వివరాలు వాటి వల్ల గ్రామ ప్రజలకు ప్రయోజనాలు , గ్రామాల అభివద్ధి గురించి తెలుపుతూ ఒక డిస్ ప్లే బోర్డు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శశి భూషణ్ , సర్పంచ్ గోసాల జ్యోతి జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు కనుమూరు రామిరెడ్డి, ఎంపీడీవో దారపు శ్రీనివాస్, తాసిల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన్, , కె.డి.సి.సి. డైరెక్టర్ పడమటి సుజాత పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల** : వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ ఫలాలు ప్రజలకు అందజేస్తుందని హనుమంతపురం గ్రామ సర్పంచ్ కలపాల రాంబాబు అన్నారు. గురువారం మండలంలోని హనుమంతపురం గ్రామంలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమం జరిగింది. మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు ఎలమంచిలి గణేష్, మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, పాతూరు చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి** : బంటుమిల్లి సచివాలయంలో జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ సుజ్ఞానం మహేష్ మాట్లాడారు. ఎంపీపీ వెలివిల చిన్నబాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాలడుగు బాబురావు, తిరుమని శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ ఒడిమే చిన్నారి, ప్రెసిడెంట్ బండారు చంద్రశేఖర్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి పెదపారుపూడి** : పల్లెకు పోదాం కార్యక్రమం ద్వారా మరొకసారి ప్రజల్లోకి వస్తున్నామని ఎంపీపీ గోగం సురేష్ అన్నారు. గురువారం వానపాముల సచివాలయం వద్ద పల్లెకు పోదాం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోళ్ళ సోమేశ్వరరావు, మండల సచివాలయ కన్వీనర్ జాజుల చిన్నారి' సర్పంచ్ పాతూరి రమేష్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి గూడూరు** : గూడూరు మండలం మల్లవోలు గ్రామ సచివాలయం – 2 పరిధిలో ఆంధ్రాకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గూడూరు మండల పరిషత్ అధ్యక్షులు సంగా మధుసూధనరావు విచ్చేసిన ప్రజలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాల గురించి వివరించారు. తదుపరి సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి, వైస్సార్సీపీ పార్టీ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ డైరెక్టర్ కారుమంచి. కామేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు పర్ణం



అవనిగడ్డలో...


హనుమాన్‌జంక్షన్‌లో...


పమిడిముక్కలలో...

పురుగుల మందు తాగి యువకుడు మృతి


మృతుడు రవిగౌడ్

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ :కుటుంబ సభ్యులు మందలించారని మన స్తాపంతో మూడు రోజుల క్రితం పురుగు మందు తాగిన యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాపులపాడు మండలం కానుమోలు గ్రామానికి చెందిన మరీదు ప్రవీణ్ కుమార్ కుమారుడు రవి గౌడ్(22) కొంతకాలంగా మద్యానికి బానిసై ఏ పని చేయకుండా జులాయిగా తిరుగుతూ తాగి ఇంటికి రావడంతో నవంబర్ 13న కుటుంబ సభ్యులు రవినూ మందలించారు. దీంతో మనస్తాపానికి గురైన రవిఅదే రోజు మధ్యాహ్నం కానుమోలు గ్రామంలోని చెరువుగట్టు వద్ద పురుగు మందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి రవిను చికిత్స నిమిత్తం విజయవాడ లిబర్టీ ఆసుపత్రికి తరలించారు. మూడు రోజులుగా అక్కడే చికిత్స పొందుతున్న రవి ఆరోగ్యం విషమించి బుధవారం రాత్రి మతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరపుతున్నట్లు హనుమాన్ జంక్షన్ ఎస్సై ఎ.డి.యల్ జనార్ధన్ తెలిపారు.

విధి నిర్వహణలోనే మరణించిన అంగన్వాడీ కార్యకర్త



ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యరు పట్టణంలో దళితవాడ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ కార్య కర్తగా విధులు నిర్వహిస్తున్న ముల్లపూడి సౌదారాణి (51) గురువారం గుండె పోటుతో మృతి చెందారు. విధినిర్వహణలో ఉండగా ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుప్పకూలి పడిపోయిన అంగన్వాడీ కార్యకర్త అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు కుటుంబ సభ్యులు వైద్య సేవల నిమిత్తం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు గుర్తించారు. కాగా అంగన్వాడి కార్యకర్త సౌధారాణి సుమారు 20 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న తెలుసుకున్న తోటి అంగన్వాడి సహఉద్యోగులు ఘటన స్థలానికి చేరుకొని కన్నీరు మున్నీరయ్యారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి యార్లగడ్డ వెంకట్రావు సమక్షంలో ఎస్వీఆర్ కళ్యాణమండపంలో ప్రసాదంపాడు నుండీ సర్నాల బాలాజీ మరో 300 మంది కార్యకర్తలతో తెలుగుదేశం పార్టీలో చేరారు. విజయవాడ రూరల్ మండలం లోని పలు గ్రామాల నుండి టిడిపిలోకి చేరడంతో నూతన ఉత్సాహం వచ్చింది. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ విజయం చేకూర్చడంలో బాలాజీ విశేష కషి చేయాలని నాయకులు సూచించారు.


సాయం అందజేస్తున్న దృశ్యం

జర్నలిస్టు కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల ఆర్థిక బాధలతో ఆత్మహత్యకు పాల్పడ్డ సిటీ కేబుల్ జర్నలిస్ట్ చంద్ర కుటుంబానికి ఏడిఏజె ఎస్ జయప్రద రెండువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. గురువారం ఈ నగదును ప్రెస్ క్లబ్ కార్యదర్శి పుట్టి శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు కోట సుబ్బారావు, అలపర్తి గోపాలకష్ణ, కె యు గగారిన్, చందు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పిల్లల ప్రత్యేక సంచిక పంపిణీ

ప్రజాశక్తి-తిరువూరు: జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజాశక్తి ప్రచురించిన పిల్లల ప్రత్యేక సంచిక ఒక విజ్ఞాన గని అని తిరువూరు శ్రీనిధి హైస్కూల్ ప్రిన్సిపల్ ఆర్.వెంకటనారాయణ పేర్కొన్నారు. పాఠశాలలో నిర్వహించిన బాల



దినోత్సవం వేడుకల్లో జాతీయోద్యమ నాయకుల వేష ధారణలతో అలరించిన బాల బాలికలకు ప్రజాశక్తి పిల్లల ప్రత్యేక సంచికను ప్రతి ఒక్కరికి అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సంచికలో పిల్లలతో పాటు పెద్దలు కూడా నేర్చుకోవలసిన అంశాలు ఉన్నాయన్నారు. హింస, ఒత్తిడి రకరకాల రీతిలో పిల్లలను మానసికంగా కుంగదీస్తున్న నేపథ్యంలో ఈ ప్రత్యేక సంచిక వారికి ఎంతో దోహదపడుతుందన్నారు. తరగతి గదిలోనూ, జీవితంలోనూ సమస్యలు సులువుగా పరిష్కరించుకోవాలన్నా, గ్రహణ శక్తి పెరగాలన్నా, చక్కని మాట తీరు, రాసే పద్ధతి రూపొందాలన్నా పిల్లల చదవడంతోనే సాధ్యమనేది అక్షర సత్యమన్నారు. అటువంటి అంశాలను కథలు, వ్యాసాలను సంచికలోకి తీసుకొచ్చిన ప్రజాశక్తికి ఆయన అభినందనలు తెలిపారు.

నగదు అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ప్రయాణంలో డబ్బులు పోగొట్టుకున్న కుటుంబానికి ఆధార్ కార్డు ద్వారా డబ్బును చిల్లకల్లు రెండో సచివాలయంలో పనిచేస్తున్న మాదంశెట్టి కళ్యాణి అందజేశారు. గురువారం ఉదయం నాలుగు గంటల సమయంలో చిల్లకల్లు సచివాలయంలో పనిచేస్తున్న మాదంశెట్టి కళ్యాణి హైదరాబాదు నుంచి ప్రయాణం చేస్తుండగా ఆమె కుర్చీ వద్ద ఏడు వేల రూపాయల నగదు గల పర్సు దొరికింది. అందులో ఉన్న ఆధార్ కార్డు సహాయంతో వారి ఫోన్ నెంబర్‌ని తెలుసుకొని వారి కుటుంబానికి సమాచారం ఇచ్చి నగదు అందజేశారు. ఈ సందర్భంగా చిల్లకల్లు పంచాయతీ సెక్రటరీ నరసింహారావు అభినందనలు తెలిపారు.

కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని 30వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఓపెన్ జిమ్ వద్ద కాంపౌండ్ వాల్ నిర్మాణానికి గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర శంకుస్థాపన చేశారు. పట్టణంలో అభివృద్ధి పనులలో భాగంగా 30వ వార్డులో నూతనంగా ఓపెన్ జిమ్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లుగా మున్సిపల్ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. వ్యాయామం అలవాటు చేసుకోవడం ద్వారా శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కౌన్సిలర్ పందుల రోశయ్య, నాయకులు ప్రకాష్ పాల్గొన్నారు.

గ్రంథాలయం తనిఖీ

ప్రజాశక్తి-గంపలగూడెం: స్థానిక గ్రంథాలయ శాఖ, పెనుగొలను



శాఖను జిల్లా గ్రంథాలయ చైర్మన్ టి.జమలపూర్ణమ్మ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పుస్తకాలు, దినపత్రికలు తదితర రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతుండగా ఆయా శాఖల్లో పలు కార్యక్రమాలు తిలకించారు. ఈ కార్యక్రమంలో సుంకర నాగేశ్వరరావు, శ్రీలత పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-గంపలగూడెం: కళ్లెదుట ఇబ్బంది పడుతున్న వారికి ఉన్న దానిలో కొంతైనా సాయం చేసినప్పుడే ఆత్మసంతప్తి దొరుకుతుందని



ఏపీ లిడ్ క్యాప్ డైరెక్టర్ కోనేరు సత్యప్రియ తెలిపారు. గురువారం ఊటుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 30 మంది కుష్టు రోగులకు చెప్పులు, దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో లెపర్సీ సిబ్బంది, సోరగుడి సుధీర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

19న శ్రీరామ్ ఫైనాన్స్ మారథాన్



ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: విజయవాడ రన్నర్స్ ఆధ్వర్యంలో విజయవాడ మారథాన్ ఈ నెల 19వ తేదీన నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మణి దీపక్ తెలిపారు. మారథాన్ కు సంబంధించిన మెడల్స్, టీ షర్ట్ ఆవిష్కరణ గురువారం నగరంలోని ఓ హోటల్‌లో జరిగింది. ఈ సందర్భంగా మణి దీపక్ మాట్లాడుతూ రన్ ఆదివారం గాంధీ నగర్ జింఖానా గ్రౌండ్స్ నుండి మొదలై బిఆర్‌టిఎస్ రోడ్డు మీదగా సాగుతుందని నిర్వాహకులు మణిదీపక్ తెలియజేశారు. దీనికి సంబంధించిన మెడల్ మరియు టీ షర్టును శ్రీరామ్ ఫైనాన్స్ జనరల్ మేనేజర్ ఈడ్పుగంటి నాగేంద్ర, ఐరన్ మాన్ ఫినిషర్ డాక్టర్ రుషిల్‌లు ఆవిష్కరించారు నిర్వాహకులు మాట్లాడుతూ ఈవెంట్ 19వ తేదీ ఆదివారం ఉదయం ఐదు గంటలకు మొదలవుతుందని, 5 కి.మీ, 10 కి.మీ, మరియు 21 కి.మీ గా మూడు విభాగాలలో జరుగుతుందని తెలిపారు. పలు రాష్ట్రాల నుండి 1800 మంది రన్నర్లు పాల్గొంటున్నారని, ఇంకా రిజిస్టర్ కాని వారి కోసం శనివారం జింఖానా గ్రౌండ్స్‌లో ఉదయం పది నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు స్పాట్ రిజిస్ట్రేషన్ కౌంటర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మరింత సమాచారం కోసం 7815955123 నెంబర్‌కుగానీ, www.vijayawadarunners.comను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రన్నర్స్ సెక్రటరీ బాబి, శ్రీరామ్ చిట్స్ జనరల్ మేనేజర్ యం.ఎస్ చౌదరి పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని టీచర్స్ కో ఆపరేటివ్ సొసైటీ కార్యాలయ ఆవరణలో యుటిఎఫ్ జగ్గయ్యపేట మండల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21న సాయంత్రం ఐదు గంటలకు ఎస్‌జిఎస్ కాలేజీలోని యూజీసీ బ్లాక్‌లో కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ కె.ఎస్ లక్ష్మణరావుతో గ్రూప్-2 పరీక్షల నూతన సిలబస్‌పై అవగాహనా సదస్సుకు సంబంధించిన గోడపత్రికను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు ఎం.కృష్ణయ్య మాట్లాడుతూ పోటీ పరీక్షల శిక్షణలో అపార అనుభవం ఉన్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ఇచ్చే గైడెన్స్‌ను జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతీ, యువకులు, గ్రూప్-2 పరీక్షల అభ్యర్థులు వినియోగించుకోగలరని కోరారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ముఖ్య



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు హాజరయ్యే విద్యార్థులకు 120 పేజీల గ్రూప్-2 మెటీరియల్ ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జె.సుధానంద్, జగ్గయ్యపేట మండల శాఖ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు జి.పల్లవి, జి.ముక్తేశ్వరరావు, కోశాధికారి టి.ప్రసాద్ బాబు, జిల్లా కౌన్సిల్ సభ్యులు అల్లిక నరసింహారావు, వత్సవాయి మండల శాఖ ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రగతి పథం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-నందిగామ

విజయవాడలో 18వ తేదీన వైసిపి ఐటి విభాగం తలపెట్టిన 'జగనన్న ప్రగతి పథం' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్‌రావు , ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ నందిగామ వైసీపీ పార్టీ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకురావడం కోసం వైసీపీ ఐటీ విభాగం ఆధ్వర్యంలో గత పాలనలో జరగని, ప్రస్తుత పాలనలో జరిగిన రాష్ట్ర ప్రగతి వివరించడమే లక్ష్యంగా ఈ నెల 18న సాయంత్రం నాలుగు గంటలకు విజయవాడలో తలపెట్టిన జగనన్న ప్రగతిపథం ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.


రాష్ట్రంలో రాక్షస పాలన : టిడిపి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

రాష్ట్రంలో రాక్షస పాలనను అంతమొందించాలంటే టిడిపి, జనసేన కలిసికట్టుగా పని చేయాలని ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురాం, జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ అన్నారు. పట్టణంలో కొత్త వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో గురువారం టిడిపి, జనసేన సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇరు పార్టీల కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి సమన్వయంతో నిర్వహించాలని కోరారు. నాలుగున్నర ఏళ్ల వైసిపి పాలనలో రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని విమర్శించారు. అధికార పార్టీ నాయకులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లా జనసేన అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, రాష్ట్ర అంగన్వాడి సాధికార కమిటీ అధ్యక్షురాలు ఆచంట సునీత, ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త బాడీస మురళీకృష్ణ, జిల్లా సమన్వయకర్త ఈమని కిషోర్ పాల్గొన్నారు.

అన్నసమారాధన ప్రారంభం

ప్రజాశక్తి-మైలవరం: శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 60 రోజుల పాటు జరిగే నవమ మహా అన్న సమారాధన కార్యక్రమాన్ని ద్వారకా తిరుమల దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త ఎస్వీయన్ నివృతరావుతో కలిసి ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ ప్రారంభించారు. ముందుగా శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ముఖ మండపమునకు దాతలు మావూరి సత్యనారాయణరెడ్డి దంపతుల సాకారంతో సుమారు మూడు లక్షల రూపాయలతో ఆధునికంగా చేసిన పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహా అన్నదాన కార్యక్రమ నిర్వాహకులు సుంకర అక్కయ్య నాయుడు, మల్లెల వెంకట శ్రీనివాసరావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



చలసానికి సన్మానం



ప్రజాశక్తి-నందిగామ: మండలంలోని కంచల గ్రామంలో విజయ డైరీ మిల్క్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, డైరెక్టర్ నెలకొదిటి నాగేశ్వరరావులను గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల టిడిపి అధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్, రామిరెడ్డి సుబ్బారావు, రామిరెడ్డి శ్రీనివాసరావు, మాదల సురేష్, చనమల వెంకటరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విజయవాడ: నవజీవన్ బాల భవన్ ఆధర్యంలో బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా విజయవాడ మాచవరంలోని తమిరి మల్లికార్జున రావు - చంద్రమతి నగరపాలక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలు, సోషల్ మీడియా-బాలలపై ప్రభావం అనే అంశాలపై వ్యాసరచన పోటీలను గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ నజ్మా మాట్లాడుతూ ఈ రోజుల్లో పిల్లలు పెద్దలు మాదక ద్రవ్యాలు, సోషల్ మీడియాకి ఎక్కువగా



ఆకర్షితులవుతున్నారని తెలిపారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పి ఎస్తేర్‌రాణి తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

జగ్గయ్యపేట ఆర్‌టిసి డిపో కార్మికులు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. జగ్గయ్యపేట ఆర్టీసీ డిపోలో గత కొంతకాలంగా పని భారం పెంచడంతో పాటు అదనపు డ్యూటీలు వేయడంతో ఇబ్బందులు పడుతున్న కార్మికులు జేఏసీగా ఏర్పడి ఉదయభానుని కలిసి వినతిపత్రం అందజేశారు. బెంగుళూరు, తిరుపతి, విశాఖపట్నం కాకినాడ తదితర సర్వీసులను రద్దు చేస్తామని డిపో యాజమాన్యం తెలియజేయడంతో పాటు అదనపు డ్యూటీలు వేయడాన్ని ఉదయభాను దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఉదయభాను ఆర్టీసీ ఆర్ఎం వై.దానం, డివై సిటిఎంతో మాట్లాడారు. సుదూర ప్రాంత సర్వీసులను రద్దు చేయొద్దని,అదనపు డ్యూటీలను తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు కటారి హరిబాబు, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు పసుపులేటి శ్రీను, ఎన్ఎంయు జిల్లా కార్యదర్శి రామకృష్ణ, జగ్గయ్యపేట ఎన్ఎంయు సెక్రటరీ భాస్కరరావు, ఎంప్లాయిస్ యూనియన్ సెక్రటరీ ఆనంద్, డిపో కమిటీ సభ్యులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని దానికి అనుగుణంగానే పాలన సాగుతుందని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అన్నారు. మండలంలోని బండిపాలెం గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా



లేనివిధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు.

చెక్కు అందజేత

మండలంలోని గౌరవరం గ్రామానికి చెందిన ముల్లగిరి వెంకట్రావమ్మ ఇటీవల మరణించారు. గౌరవరం గ్రామ సొసైటీలో ఎల్ఐసి జీవిత బీమా పాలసీ కడుతున్నందున వారికి మంజూరైన లక్ష రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు ఉదయభాను గురువారం అందజేశారు.

అక్రమ కట్టడాల జోరు

ప్రజాశక్తి-గన్నవరం : శరవేగంగా అభివద్ధి చెందుతున్న గన్న వరంలో అక్రమ నిర్మాణాలకు కూడా అడ్డు అదుప లేకుండా ఉంది. విద్య, వైద్య, పారిశ్రామిక, రవాణా రంగాల్లో దూసుకుపోతున్న గన్నవరంలో సొంత ఇంటి కల సహకారం చేసుకుందామనుకునే సాధారణ, మధ్యతరగతి కుటుంబాలు తెలిసి తెలియక అక్రమ కట్టడాలను కొనుగోలు చేసే ఇబ్బందులను కొని తెచ్చుకుంటున్నారు. వాణిజ్యపరంగా మంచి అవకాశాలు, ఉద్యోగాలు కూడా ఇదే ప్రాంతంలో అంది వస్తున్న సందర్భంలో గన్నవరంలో స్థిర నివాసం ఉండేందుకు ఎంతో మంది ఉత్సాహం చూపిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇక్కడ రియల్ ఎస్టేట్‌తో పాటు నిర్మాణరంగం కూడా అదే స్థాయిలో దిన దినఅ భివద్ధి చెందుతుంది. వీధి వీధినా వాడ వాడల బహుళ అంతస్తుల భవనాలు పెద్ద ఎత్తున నిర్మిస్తున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం, జాతీయ రహదారి, ఔటర్ రింగ్ రోడ్డు ఇలా అన్ని సకల సదుపాయాలు ఉన్న గన్నవరంలో పలు సాఫ్ట్వేర్ కంపెనీలు కూడా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయి. ఇదే సమయంలో అక్రమార్కుల సైతం వారి నిర్మాణాలను అక్రమ మార్గంలో చేపడుతూ కొనుగోలుదారులను బురిడీ కొట్టించి క్రయవిక్రయాలు చేస్తున్నారు. వీరికి అధికారుల సైతం వంత పాడటం విచారకరం. సిఆర్‌డిఏ నుండి ఒక రకమైన అనుమతులు తీసుకుంటూ, నిర్మాణాలు మాత్రం తమకు నచ్చిన విధంగా నిర్మిస్తున్న బిల్డర్లు ఆగడాలకు అడ్డు కట్టే వేసే అధికారులే కరువవుతున్నారు. మరీ ముఖ్యంగా అపార్ట్మెంట్లు, గ్రూప్ హౌస్ ల సంగతి చెప్పనే అక్కర్లేదు. జాతీయ రహదారి పక్కనే అనేక నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి వీటికి ఒక్కదానికి అప్రూవల్ లేదు. ఇక్కడ నిర్మిస్తున్న నిర్మాణాలు పూర్తి చేసుకున్న వాటిని ఒక్కసారి పరిశీలిస్తే 100లో 80 శాతానికి పైగా అక్రమ కట్టడాలే దర్శనమిస్తున్నాయి. అనుమతులు సరిగా లేని ప్రాంతాల్లో కట్టడాల కోసం దొంగ కాగితాలను సష్టించి అనుమతులు పొందు తున్నారు. ఇదే కోవులకి వస్తుంది ఇక్కడ చిత్రంలో చూపిస్తున్న భవనం. ఈ భవన నిర్మాణం కోసం జి ప్లస్ టూ కు అనుమతులు తీసుకోగా, జి ప్లస్ త్రీ నిర్మాణాలు చేపట్టారు. అలాగే రహదారి కోసం ప్లాన్ లో చూపించిన ప్రాంతంలో సైతం భవన నిర్మాణాన్ని బిల్డర్ చేపట్టారు. అలాగే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం అంటూ అనుమతులు తీసుకుని త్రిబుల్ బెడ్ రూమ్ రూమ్ లను నిర్మించారు. వీరికి అధికారుల సైతం సై అనడం ఆశ్చర్య కరమైన మరో అంశం. అనుమతులకు విరుద్దంగా భవనం మొత్తం నిర్మాణం జరిగినప్పటికీ 30 అడుగుల రహదారి ఉండాల్సిన పరిస్థితుల్లో అసలు 15 అడుగులు మించి రహదారి లేకపోవడం, అనుమతులు ఉన్న భవనాలు అంతస్తుల కంటే అధిక అంతస్తులు నిర్మిం చడం ప్లాన్లో చూపించిన దానికి విరుద్ధంగా రూముల నిర్మాణం చేపట్టడం ఇలా ఈ బిల్డింగ్ మొత్తం పరిశీలిస్తే అసలు 100 శాతం అన్నీ తప్పిదాలే కనిపిస్తున్నాయి.


అక్రమంగా కడుతున్న భవనం

అర్హులైన కార్మికులకు నష్టపరిహారం చెల్లింపు : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఈ శ్రమ్ కార్డు కలిగినటువంటి 2021 ఆగస్టు 26 నుంచి 2022 మార్చి 31 మధ్యన నమోదైన అసంఘటిత రంగంలోని కార్మికులు ఎవరైనా ప్రమాద వశాత్తు చనిపోయిన / పూర్తి అంగవైకల్యం నకు గురియైన వారికి రూ రెండు లక్షలు పాక్షిక అంగవైకల్యము గురియైన వారికి రూ కేంద్ర ప్రభుత్వం ఎక్స్-గ్రేషియా చెల్లిస్తుందని జిల్లా కలక్టర్ పి.రాజా బాబు గురువారం ప్రకటనలో తెలిపారు. నమోదు చేసుకోలేనివారు వివరాలతో యు ఎ ఎన్ (ఈ శ్రమ్ కార్డు నంబర్,) వారి పూర్తి అడ్రస్, ఆధార్ కార్డు, చనిపోయినట్లు అయితే వారి డెత్ సర్టిఫికెట్, పోస్ట్ మార్టం రిపోర్ట్, లీగల్ హెయిర్ సర్టిఫికెట్, అంగవైకల్యం సంభవించినట్లు అయితే వారి మెడికల్ రిపోర్ట్, చనిపోయిన కార్మికుల నామిని వివరాలు వారి ఆధార్ కు లింక్ అయిన బ్యాంకు అకౌంట్ వివరాలుతో మీదగ్గరలోని కార్మిక శాఖ వారిని గాని జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ మచిలీపట్టణం వారిని గాని సంప్రదించి పూర్తి వివరాలు అందజేయలన్నారు.

ఎన్నికల లబ్ది కోసమే కులగణన

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఎన్నికల లబ్ధి కోసమే కులగణన నమోదు ప్రక్రియ ఏర్పాటు చేస్తున్నారని మచిలీపట్నం జిల్లా కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కుల గణన కార్యక్రమం నిరాశపరిచిందని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోవ గోవర్ధన్ విమర్శించారు. గురువారం అవనిగడ్డలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వెనుకబడిన జాతుల కులగణనకు ఆయా సంఘాల నేతలు సలహాలు సూచనలు ఇవ్వాలని ఆహ్వానించి వారి సలహాలు సూచనలు పూర్తిగా వినకుండానే కార్యక్రమాన్ని ముగించడం అధికారులు హడావుడిగా వేదిక నుండి వెళ్లిపోవడం నిరాశపరిచిందన్నారు. సామాజిక వెనుకబాటు అణిచివేతల వల్ల ఆర్థికంగా అట్టడుగుకు చేరి సమాజానికి దూరంగా గెంటివేయబడ్డ షెడ్యూల్డ్ కులాలకు భరోసా కల్పించేందుకు సబ్ ప్లాన్ కార్పొరేషన్ లను ఏర్పాటు చేసి ఆయా సామాజిక వర్గాలకు ప్రత్యేకమైన ఆర్థిక తోడ్పాటు కల్పిస్తున్నారని, అలాంటి ఎస్సీ ఎస్టీ ల 27 సంక్షేమ పథకాలు రద్దుచేసి ఇప్పుడు కులాల లెక్కలు ఎందుకో చెప్పాలన్నారు.

కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం కంచకోడూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కంటి పరీక్ష చేయించుకున్న గ్రామస్తులలో 35 మందికి గురువారం కంటి అద్దాల పంపిణీ చేశారు. వైస్సార్సీపీ పార్టీ కన్వీనర్ మేడ అంజి బాబు, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కునపారెడ్డి సుబ్బారావు, సోషల్ మీడియా ఇంచార్జి గుడివాడ నాగ సంపత్ పాల్గొన్నారు.

రేపటి నుంచి జాతీయ క్రీడా పోటీలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ రజతోత్సవ వేడుకల్లో భాగంగా ఈ నెల 18 నుండి 20వ తేదీ వరకు జాతీయస్థాయి క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జివిఎస్ఎన్ఆర్వి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ఈ జాతీయ స్థాయి అంతర ఇంజనీరింగ్ కళాశాలల టోర్నమెంట్ లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు మరియు కర్ణాటక రాష్ట్రాల నుండి సుమారు 2500 మంది క్రీడాకారులు ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. ఇందులో మహిళలకు మరియు పురుషులకు వేరు వేరు విభాగాల్లో బాస్కెట్ బాల్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, ఖో-ఖో, కబడ్డీ, రోప్ స్కిప్పింగ్ క్రీడలను అథ్లెటిక్స్ ను నవంబర్ 18 నుండి 20 వ తేదీ వరకు నిర్వహించనున్నామనీ, ప్రత్యేకంగా అథ్లెటిక్స్ ను ఉదయం 6 గంటల నుండి9 గంటల నుంచి వరకు తిరిగి సాయంత్రం 3 గంటల నుండి 6 గంటల వరకు నిర్వహిస్తామని, అంతర ఇంజనీరింగ్ కళాశాలల టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ మత్తి శివశంకర్ తెలియజేశారు. ఈ పోటీలకు విచ్చేసే క్రీడాకారులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కళాశాల యాజమాన్యం తగిన ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏలూరు రేంజ్ డి.ఐ.జి. ఆఫ్ పోలీస్ జి.వి.జి. అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా, అంతర్జాతీయ ఖ్యాతి గడించిన టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి డాక్టర్ నైనా జైస్వాల్ గౌరవ అతిథిగా విచ్చేయనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.



చెకుముకి సైన్స్ సంబరాలు ప్రారంభం



ప్రజాశక్తి-గన్నవరం : విద్యార్థులలో శాస్త్రీయ దక్పథాన్ని పెంచడానికి అదేవిధంగా ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించడానికి ఈ చెకుముకి సైన్స్ సంబరాలు దోహదపడతాయని జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ కార్యదర్శి షేక్ ఇమామ్ తెలిపారు. గురువారం గన్నవరం, ఉంగుటూరు మండలాలలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో చెకుముకి సైన్స్ సంబరాలు పాఠశాల స్థాయిలో నిర్వహించినట్లు తెలిపారు. గన్నవరం మండలంలోని బాలికల ఉన్నత పాఠశాల ,బాలుర ఉన్నత పాఠశాల, దావాజీ గూడెం గొల్లనపల్లి ముస్తాబాద మరియు కేసరపల్లిలోని ఉన్నత పాఠశాలలు, స్రవంతి హై స్కూల్ మరియు ముస్తాబాద్ నవభారత్ హై స్కూల్ లలో నిర్వహించారు. ఉంగుటూరు మండలంలోని ఉంగుటూరు , ఆత్కూరు, తేలప్రోలు మరియు పెద అవుటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోను, శ్రీ సాయి శ్రీనివాస హై స్కూల్ ,బెస్ట్ పబ్లిక్ స్కూల్ మరియు జయరాం హై స్కూల్ లలోను నిర్వహించారు. రెండు మండలాల్లో దాదాపు 1500 మందికి పైగా విద్యార్థిని విద్యార్థులు ఈ సంబరాల్లో పాల్గొన్నారు. మండల స్థాయి సైన్స్ సంబరాలు డిసెంబర్ నెల 8 వ తేదీన గన్నవరం స్రవంతి హై స్కూల్ నందు నిర్వహిస్తామని ఇమామ్ తెలిపారు.

చెత్త సంపద కేంద్రాల పరిశీలన

పెనమలూరు: వికసిత్ భారత్ సంకల్పయాత్ర సన్నాహక కార్యక్రమాలలో భాగంగా కేంద్ర ప్రభుత్వ నోడల్ ఆఫీసర్ రామచంద్రుడు గురువారం పెదపులిపాక గ్రామ పంచాయతీలో నిర్వహించిన సన్నాహక కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామపంచాయతీ స్థాయి నిర్వహణ కమిటీలను కలిసి వివరాలు తెలుసుకున్నారు. గ్రామంలోని అభివద్ధి పనులను సర్పంచ్ గుంటూరు శ్రీనివాస్ చౌదరి వివరించారు. అనంతరం గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రను సందర్శించి ఘన వ్యర్థాల నిర్వహన గురించి తెలుసుకుని సంతప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కష్ణాజిల్లా సీఈఓ జ్యోతి బసు, కష్ణా జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వర్ నాయక్, పెనమలూరు ఎంపీడీవో సునీత శర్మ పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేత



ప్రజాశక్తి-చల్లపల్లి : 70వ అఖిలభారత సహకార వారోత్సవాలు భాగంగా చల్లపల్లి మండలం కొత్త మాజేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం ఆంధ్ర రాష్ట్ర సహకార యూనియన్ విజయవాడ వారిచే సహకార విద్య కార్యక్రమాలను నిర్వహించారు. సహకార విలువలు-సూత్రములు అనే అంశంపై వ్యాసరచన, సహకార సంస్థల వలన ఉపయోగములు అనే అంశంపై వకత్వ పోటీలను నిర్వహించారు. వ్యాసరచన పోటీలో కే.సాయి కీర్తి ప్రథమ స్థానం (9వ తరగతి) ద్వితీయ స్థానం టీ వర్షిత(9వ తరగతి) వి. దీపిక(9వ తరగతి) కన్సోలేషన్ బహుమతి పొందారు. వకత్వ పోటీలలో ఎం భవాని (10వ తరగతి) ప్రథమ స్థానం, కే సాయి కీర్తి ద్వితీయ స్థానం (9వ తరగతి) కే. వైష్ణవి(10వ తరగతి) కన్సోసోలేషన్ బహుమతి పొందారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్ర సహకార సంఘం యూనియన్ విద్యాధికారి ఏ భోజ రంగరాజు, పిఎసిఎస్ చైర్పర్సన్ అర్జా శివశంకర్, సీఈవో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి ఉమామహేశ్వరరావు పాల్గొని విజేతలకు ధ్రువపత్రాలు, బహుమతులను అందజేశారు.

రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి : ఆర్‌డిఒ


మాట్లాడుతున్న ఆర్‌డిఒ

ప్రజాశక్తి-ఉయ్యూరు : ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ధాన్యం సేకరణకు సంబం ధించి ధాన్యం కల్లం నుండి మిల్లర్లకు చేరే వరకు రైతులకు ఇబ్బ ంది లేకుండా చూడాలని ఉయ్యూరు ఆర్డీవో డి.రాజు అధికారులకు సూచిం చారు. స్థానిక కార్యాలయంలో గురువారం రెవిన్యూ డివిజన్ పరిధిలో పెనమలూరు, కంకిపాడు, తోట్లవల్లూరు, ఉయ్యూరు, పమిడిముక్కల, పామర్రు, మొవ్వ మండలాల రెవిన్యూ, వ్యవసాయశాఖ, మండల పరిషత్, సహకారశాఖ అధికారులు, ఉద్యోగులతో ధాన్యం కొనుగోలుపై సమావేశం నిర్వహించి పలుసూచనలు చేశారు. తేమ శాతం, తదితర నిబంధనలపై ఉద్యోగుల సందేహాలు నివత్తి చేశారు.

సచివాలయం, ఆర్‌బికె నిర్మాణం పూర్తి



ప్రజాశక్తి-పమిడిముక్కల : మండలం లోని తాడంకి, లంకపల్లి నూతన సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు వెల్నెస్ సెంటర్లో ప్రారంభోత్సవాన్ని సిద్ధంగా ఉన్నాయని పంచాయతీరాజ్ ఏఈ షరాబంది రాజు తెలిపారు. గురువారం ఆయన ఎండిఒ కార్యాలయంలో మాట్లాడుతూ 40 లక్షల రూపాయలతో సచివాలయం, 21 లక్షల రూపాయలతో రైతు భరోసా కేంద్రం నిర్మాణం పూర్తయినట్లు తెలిపారు. మండలంలోని లంకపల్లి గ్రామ సర్పంచ్ వేమూరి రత్నకుమారి సచివాలయ పనులు పర్యవేక్షించారని,అలాగే తాడింకి సచివాలయం నిర్మాణ పనులు గ్రామ సర్పంచ్ జంపాల ధనలక్ష్మి పర్యవేక్షించారన్నారు. త్వరలో వీటిని ప్రారంభిస్తామన్నారు.

చలమలశెట్టికి అభినందనలు

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలన అందించడమే లక్ష్యంగా రానున్న ఎన్నికల్లో జనసేన-టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా కషి చేద్దామని చలమలశెట్టి అన్నారు.గన్నవరం నియోజకవర్గ జనసేన సమన్వయకర్తగా చలమలశెట్టి రమేష్ బాబును నియమితులవ్వడంతో గురువారం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యనారాయణ ప్రసాద్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు వడ్డీ శివనాగేశ్వరరావు పాల్గొన్నారు.

చర్చ నామమాత్రం

- స్థాయి సంఘంలో ఎస్ఐల భర్తీ వాయిదా
- మిగిలిన అంశాలకు ఆమోదం

ప్రజాశక్తి-విజయవాడ

నగరపాలక సంస్థ పరిధిలో ఖాళీగా ఉన్న మూడు శానిటరీ ఇన్‌స్పెక్టర్ల పోస్టుల భర్తీ అంశాన్ని స్థాయీ సంఘం వాయిదా వేసింది. మేయర్ రాయన భాగ్యలక్ష్మి అధ్యక్షతన గురువారం స్థాయీ సంఘ సమావేశం జరిగింది. హెల్త్ అసిస్టెంట్ క్యాడర్ నుంచి అర్హత కలిగిన 12 మంది సీనియారిటీ జాబితాను తయారు చేసి రోస్టర్ కమ్ సీనియారిటీ ప్రకారం 12 మందిని ప్యానల్‌లో ఉంచే అంశాన్ని వాయిదా వేసింది. విఎంసికి చెందిన రాంగోపాల్ సత్రం స్టాల్స్‌లో ఆరు షాపుల లీజుకు కేటాయించే అంశాన్ని ఆమోదించింది. శానిటరీ ఇన్‌స్పెక్టర్ కె అమృత్‌రాజ్‌కుమార్, అకౌంట్ సెక్షన్ సీనియర్ అసిస్టెంట్ వి లక్ష్మీనారాయణ స్వచ్ఛంద ఉద్యోగ విరమణ అర్జీలను ఆమోదించింది. జోనల్ కమిషనర్‌గా పని చేసి స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేసిన ఎల్ పార్ధసారథి ఖాతాలో నిల్వ ఉన్న 300 రోజుల సెలవును నగదుగా మార్చుకొని, విఎంసి సాధారణ పద్దు నుంచి చెల్లించేందుకు వచ్చిన ఆఫీసు ప్రతిపాదనను ఆమోదించింది. గవర్నమెంట్ ప్రెస్, సికె రెడ్డి రోడ్డులోని అన్నా క్యాంటీన్ ప్రాంతాల్లో డైరెక్షన్ః, హెచ్చరిక బోర్డులు, సోలార్ బ్లింకర్లు, రోడ్డు మార్కింగ్‌ల ఏర్పాటుకయ్యే రూ.43.85 లక్షల అంచనా వ్యయాన్ని విఎంసి సాధారణ నిధుల నుంచి విడుదల చేయాలని నిర్ణయించింది. సింగ్‌నగర్ డిస్నీల్యాండ్ రోడ్డులోని ముస్లిం శ్మశాన వాటిక అభివృద్ధి పనులను రూ.48.37 లక్షలను సాధారణ నిధుల నుంచి చేపట్టడానికి ఆమోదించింది. సత్యనారాయణపురం భగత్‌సింగ్ రోడ్డులోని ఆర్‌ఎస్ నెంబర్ 126/1 స్థలంలో భవన నిర్మాణానికి అనుమతి కోరుతూ పి ఉషాగౌతమ్ దాఖలు చేసిన అర్జీపై ప్లాన్ అప్రూవల్‌కు ఆమోదం తెలిపింది. 41వ డివిజన్ దర్గా సమీపంలోని మసీద్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.28.31 లక్షల అంచనా వ్యయాన్ని సాధారణ నిధుల నుంచి మంజూరు చేస్తూ తీర్మానించింది. ఈసమావేశంలో సభ్యులు మరుపిళ్ల రాజేష్, గుడివాడ నరేంద్ర రాఘవ, ఎం మాధురి, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ (జనరల్) కె శకుంతల, అదనపు కమిషనర్ (ప్రాజెక్టు), కెవి సత్యవతి, చీఫ్ ఇంజినీర్ ఎం ప్రభాకర్, ప్రాజెక్టు ఆఫీసర్ కె వసంతలక్ష్మీ పాల్గొన్నారు.





చిత్రలేఖనం పోటీల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ : ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, జాషువా సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో స్ఫూర్తి క్రియేటివ్ ఆర్ట్ స్కూల్, ఆర్ట్ మేట్, చిత్రం ఆర్ట్ ఇన్‌స్టిట్యూట్ నిర్వహించే చిత్రకళా ప్రపూర్ణ శ్రీ నడిపల్లి సంజీవరావు స్మారక చిత్రలేఖనం పోటీల పోస్టర్‌ను గురువారం కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆవిష్కరించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశమందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్‌కుమార్, డీఆర్‌వో ఎస్‌వీ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, జాషువా సాంస్కృతిక వేదిక నిర్వహిస్తున్న పోటీలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోటీల సమన్వయకర్త స్ఫూర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ సబ్ జూనియర్స్ (1-3 తరగతులు), జూనియర్స్ (4-6 తరగతులు), సీనియర్స్ (7-9 తరగతులు), సూపర్ సీనియర్స్ (ఇంటర్, డిగ్రీ) నాలుగు విభాగాల వారికి ఈనెల 19న మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. శుక్రవారంలోగా 9347950085 (వాట్సాప్), forumforartistsvja@gmail.com ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. 40 మంది విద్యార్థుల కుంచె నుంచి జాలువారిన చిత్రాలతో ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ కన్వీనర్ సునీల్ కుమార్ అనుమకొండ, కో కన్వీనర్ గిరిధర్ అరసవల్లి, చిత్రం ఆర్ట్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ చిత్రం సుధీర్, మహిళా విభాగపు కన్వీనర్ సంధ్యారాణి అరసవల్లి, జాషువా సాంస్కృతిక వేదిక ప్రధాన కార్యదర్శి గుండు నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్)-2024లో భాగంగా జనవరి 5న తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్న నేపథ్యంలో ఫామ్-6, 7, 8లను ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తున్నట్లు కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. గురువారం రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో) ముకేష్ కుమార్ మీనా.. వెలగపూడి సచివాలయం నుంచి ఎస్-ఎస్ఆర్-2024పై అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎలక్టోరల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తుది ఓటర్ల జాబితా ప్రచురణకు తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ డిల్లీరావు.. జిల్లాకు సంబంధించిన ఎస్ఎస్ఆర్ కార్యకలాపాల ప్రగతిని సీఈవోకు వివరించారు. ఈనెల 15 నాటికి 23,474 ఫామ్-6లు, 28,394 ఫామ్-7లు, 40,604 ఫామ్-8లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. వీటిని మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. త్వరితగతిన దరఖాస్తులను పరిష్కరించేందుకు ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.

డిసెంబర్ 2, 3 తేదీలను ప్రత్యేక ప్రచార రోజులుగా గుర్తించి జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారందరూ కొత్తగా ఓటు పొందేందుకు చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఇందుకు ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వాస్పత్రుల్లో వసతులు

మాట్లాడుతూ జిజిహెచ్‌లో ఇటీవల 15 పడకలతో ఎమర్జెన్సీ మెడికల్ డిపార్టమెంట్ (ఇయండి) విభాగాన్ని ప్రారంభించామన్నారు. జిల్లావ్యాప్తంగా 14 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లకు నూతన భవనాలను నిర్మించామని, మరో 5 సెంటర్లకు భవన నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 520 వైద్య శిబిరాలను నిర్వహించి 3లక్షల 7 వేల మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని, అవసరమైన వారికి వైద్య సహాయం అందించడంతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ డిఎస్‌విఎల్ నరసింహం, సిద్ధార్థ మెడికల్ కళాశాల రిటైడ్ ప్రిన్సిపాల్ డా.ఎస్.ఎస్ విఠల్ రావు, ప్రిన్సిపల్ కె. సుధాకర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డి. వెంకటేష్, డాక్టర్ ట్రస్ట్ అధ్యక్షులు డా. కె. అప్పారావు, ఉప అధ్యక్షులు డా. బి నెహ్రు, కోశాధికారి డా. ఎస్. వినయ్ కుమార్, సిద్ధార్థ వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిల ప్రధాన వైద్యులు, డా.శ్రీనివాస్, అప్పారావు, డా. జగన్‌మోహన్‌రావు, డా. శ్యామ్‌కుమార్, డా. ఆర్‌సిహెచ్ మోహన్, డా. ఇందిరా, డా.హిమబిందు, డా. ఎ.వెంకటేశ్వరావు, డా. సిహెచ్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసమే కుల గణన

సూచించారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ మాట్లాడుతూ గ్రామాలు, మండలాలు, డివిజన్ స్థాయిలలోని స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ కులాల సంఘ పెద్దలు సూచించిన సలహాలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని కుల గణన చేపడతామన్నారు. ఈ సమావేశంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, వివిధ కులాల సంఘ పెద్దలు తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. ఈ సమావేశంలో మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ శీలం భారతి, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ల అధికారులు ఎం.వాణీ, పి. పద్మావతి, రాజు పాల్గొన్నారు.

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE: AT VIJAYAWADA
O.S.No.1948/2022

Between:
State Bank of India, RACPC-II ...Plaintiff
And
Dalpat Singh Rajput and Another ...Defendants

Address
D1: Dalpat Singh Rajput, S/o Jawahar Singh Rajuput
D2: Jawahar Singh Rajuput S/o Dalpat Singh Rajput,
D1&D2: R/o.D.No.27-23-73, Maruthi Mirror Center, Governorpet, Gopal Reddy Road, Vijayawada-520002.

పై నెంబరు దావాలోని ప్రతివాదులు కి దావా సమన్లు శ్రీ కోర్టు వారు పబ్లికేషన్ ద్వారా ఆర్డర్ వేసి యున్నారు. కావున సదరు ప్రతివాదులు అయిన 1)దల్పత్ సింగ్ రాజ్‌పుత్, 2) జవహర్ సింగ్ రాజుపుత్ ది.13-12-2023వ తేదీన ఉదయం గం.10-30 నిమిషాలకు శ్రీ కోర్టు వారి ముందు ప్రత్యక్షంగా గానీ లేదా వకీల్ ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షము నందు తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా:13-12-2023

V.Raja Suresh,
Advocate,
D.No.41-18-53,
Krishnalanka, Vijayawada-13
Cell:9346221022.

In The Court of The IIIrd Addl Junior Civil Judge at Vijayawada
IA 882/2023 in O.S 185/2013

Between:
Kothala Bhaskara Rao & Others ...Petitioners&Defendants 5to8
And
Parvatham Kusuma & Others
To
Parvatham Siva Sankara Rao S/o Lakshmana R/o D.No.9-10-10, Pothina vari Street, Kothapeta, Vijayawada ...Respondent No.3

పై నెంబరు దావాలో IA 882/2023 Document Petition ను యిందలి ప్రతివాదులు 5 to 8 వారలు పై తెలిపిన దావా యందు పై తెలిపిన కోర్టు యందు దాఖలు చేసియున్నారు. యిట్టి స్థితిలో అట్టి పిటిషన్ యందు రెస్పాండెంట్ నెం.3 అయిన మీకు పై కోర్టు వారినుండి ఎన్నిసార్లు నోటీసులు పంపించినను తీసుకొనకుండా కావాలనే కాలయాపన చేయుచున్నారు. యిట్టి స్థితిలో IA 882/2023 పై తెలిపిన పిటిషన్ మీ యొక్క నోటీసు కొరకు ది. 24-11-2023వ తేదినకు వాయిదా అయివున్నది కావున మీరు ప్రత్యక్షముగా గాని లేక అడ్వకేట్ గారి ద్వారా గాని పై తెలిపిన కోర్టు యందు ఉదయం 10-30 గంటలకు హాజరు కాగలరు లేనిచో మీకు పరోక్షముగ తీర్మానించబడును.

పై కోర్టు వారి అనుమతితో

వాయిదా ది.24-11-2023
విజయవాడ,
తేది:14-11-2023 ఇట్లు

I.Subrahmanyeswara Rao,
O.Srinivasara Rao,
Advocates,
D.No.23-23-46A, Siva Rao Street,
Satyanarayanapuram, Vijayawada.

ప్రకటన

నాదెళ్ల కస్తూరి, భర్త సైదేశ్వరరావు పత్రిక ప్రకటన ద్వారా తెలియ జేయునది ఏమనగా, నాదెళ్ళ కస్తూరి అన్న గారైన నంబూరి వెంకటేశ్వర్లు (లేటు) తండ్రి చంద్రయ్య పూర్వార్జితం బాపతు ఎన్టీఆర్ జిల్లా, వత్సవాయి మండలం, దేశిపాలెం గ్రామంలో సర్వే నెం.79/ఎలో య.1.95 సెంట్లు వ్యవసాయ భూమి, వత్సవాయి మండలం, మంగొల్లు గ్రామం, తాలూకా సర్వే నెం.101/1ఎ లో 0.09 సెంట్లు నివేశన స్థలము తన తదనంతరం నాకు అనగా నాదెళ్ల కస్తూరికి చెందినట్లుగా ది. 25-06-2023న మంచి మనస్సుతో స్వతహాగా ఒక వీలునామాగా వ్రాయించి యున్నారు. తదుపరి నాఅన్న గారు నంబూరి వెంకటేశ్వర్లు 12-08-2023న మరణించియున్నారు. కనుక సదరు వీలునామా ప్రకారం తెలిపిన వ్యవసాయ భూమి, నివేశన స్థలముకు నాదెళ్లకస్తూరి అను నేను మాత్రమే హక్కుదారుని. ఇందుపై ఎవరికైనా అభ్యంతరములు ఉన్నచో ఒక పది రోజుల లోపు తెలియజేయగలరు.

ఇట్లు
నాదెళ్ల కస్తూరి, భర్త సైదేశ్వరావు,
చల్లపల్లి గ్రామం, చల్లపల్లి మండలం
కృష్ణాజిల్లా, ఫోన్ నెం. **8179814556.**

సి.పి.సి. ఆర్డర్-1 రూల్-10 ప్రకారం నోటీసు
మహారాజశ్రీ సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో ఐ.ఎ. 702/2023
ఓ.యస్. 23/2016

బిట్వీన్:
కోటా రజని ...పిటీషనరు/ వాది
మరియు
1. యద్దనపూడి భారతి
2. యద్దనపూడి నాగ శ్రీనివాసరావు
3. అడుగుల నాగ కోటేశ్వరమ్మ వగైరాలు

....రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

టు,
5వ రెస్పాండెంటు
పతకమూరి శ్రీ లక్ష్మి భర్త, సాంబశివరావు, హిందువు, వయస్సు: 38 సం॥లు, ప్రస్తుతం గృహిణి కొడవటికల్లు గ్రామం, చందర్లపాడు మండలం, కృష్ణా జిల్లా, ప్రస్తుతం విజయవాడ.
6వ రెస్పాండెంటు, వెలగలేటి కాంతమ్మ భర్త మధు, హిందువు, వయస్సు: 30 సం॥లు, అజిత్‌సింగ్‌నగర్, తామిన దుర్గారావు నగర్, విజయవాడ.
5, 6 వారులు రెసిడెంట్: విజయవాడ టౌన్

పై వారికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా వాది 1 నుండి 3 ప్రతివాదులపై భాగపంపిణీల నిమిత్తం పై కోర్టులో దావాచేసి దావాలో, వాది తన సాక్ష్యము విచారణ జరిగిన దరిమిలా 2వ ప్రతివాది (యద్దనపూడి నాగ శ్రీనివాసరావు) దావాలో పిటీషను దాఖలు చేసి పిటీషన్‌తో పాటు తాను దాఖలుచేసిన సత్తెనపల్లి ప్రిన్సిపల్ జూనియల్ సివిల్ జడ్జివారి కోర్టులో ఓ.ఎస్.150/2015 మరియు ఆస్తులకు సంబంధించి దస్తావేజుల దాఖలుచేసినందున వాటిని బట్టి మిమ్ములను దావాలో పార్టీగా చేర్చమని కోరుతూ పై నెం.ఐ.ఎ.702/2023 పిటీషన్ దాఖలు చేయగా పిటీషన్‌లో మీ నోటీసు నిమిత్తం **ది.11-12-2023వ తేదికి వాయిదా** అయి వున్నది. కనుక వాయిదా రోజున వుదయం గం.10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేక ప్లీడరుగారి ద్వారాగాని పై కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమందు పిటీషను తీర్మానము జరిపి మిమ్ము పార్టీగా దావాలో చేర్చబడుదురని తెలుసుకో గలరు.

వాయిదా ది.11-12-2023వ తేదిన
(కోర్టు వారి అనుమతితో)
నోట్: ఈ ప్రకటన దాఖలుచేయు నిమిత్తం ది.17-11-2023 వాయిదా అయి వున్నది.

సం/-
డి. బాపయ్య చౌదరి,
వెంకట్ యస్.పి.యం.
పిటీషనరు వాది తరపు అడ్వకేట్స్

శ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A 761/2019 O.S.No.232/2018

కాకర్ల దానమ్మ ... పిటీషనరు/వాది
V.S.,
మంగల సరశిరోమణి వగైరా ... రెస్పాండెంట్లు ప్రతివాద్లు

To:
R4 మంగల రూతు, **W/o.** సురేష్ కుమారు, **Opp.** మసీదు, **3rd** ఫ్లోరు, దుర్గాపురం, విజయవాడ, క్రిష్ణాజిల్లా.

పై నెంబరు పిటిషనరు, పిటిషనులో పరిహారము కోరి మీపై పిటిషను దాఖలు చేసి ఉన్నాడు. కనుక మీకు ఏమైన అక్షేపణలు ఉన్నచో తే **22-11-2023** ది ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టువారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేకున్న మీకు పరోక్షముగా తీర్మాణం కాబడును.

వాయిదా తేది: 22-11-2023

వడ్డమాని శ్రీనివాసశాస్త్రి
అడ్వకేట్
దరిశి
తేది: 16-11-2023 దరిశి, సెల్ : 9440109385

శ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A 763/2019 O.S.No.232/2018

కాకర్ల దానమ్మ ... పిటీషనరు/వాది
V.S.,
మంగల సరశిరోమణి వగైరా ... రెస్పాండెంట్లు ప్రతివాద్లు

To:
R4 మంగల రూతు, **W/o.** సురేష్ కుమారు, **Opp.** మసీదు, **3rd** ఫ్లోరు, దుర్గాపురం, విజయవాడ, క్రిష్ణాజిల్లా.

పై నెంబరు పిటిషనరు, పిటిషనులో పరిహారము కోరి మీపై పిటిషను దాఖలు చేసి ఉన్నాడు. కనుక మీకు ఏమైన అక్షేపణలు ఉన్నచో తే **22-11-2023** ది ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టువారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేకున్న మీకు పరోక్షముగా తీర్మాణం కాబడును.

వాయిదా తేది: 22-11-2023

వడ్డమాని శ్రీనివాసశాస్త్రి
అడ్వకేట్
దరిశి
తేది: 16-11-2023 దరిశి, సెల్ : 9440109385

శ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A 762/2019 O.S.No.232/2018

కాకర్ల దానమ్మ ... పిటీషనరు/వాది
V.S.,
మంగల సరశిరోమణి వగైరా ... రెస్పాండెంట్లు ప్రతివాద్లు

To:
R4 మంగల రూతు, **W/o.** సురేష్ కుమారు, **Opp.** మసీదు, **3rd** ఫ్లోరు, దుర్గాపురం, విజయవాడ, క్రిష్ణాజిల్లా.

పై నెంబరు పిటిషనరు, పిటిషనులో పరిహారము కోరి మీపై పిటిషను దాఖలు చేసి ఉన్నాడు. కనుక మీకు ఏమైన అక్షేపణలు ఉన్నచో తే **22-11-2023** ది ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టువారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేకున్న మీకు పరోక్షముగా తీర్మాణం కాబడును.

వాయిదా తేది: 22-11-2023

వడ్డమాని శ్రీనివాసశాస్త్రి
అడ్వకేట్
దరిశి
తేది: 16-11-2023 దరిశి, సెల్ : 9440109385

గ్రంథాలయాలతో విజ్ఞానం

• వారోత్సవాల్లో వక్తలు

ప్రజాశక్తి - గుడివాడ : గ్రంథాలయాల ఏర్పాటు కోసం ఎంతోమంది త్యాగదాసుల కషివల్లే నేడు ఎంతోమందికి గ్రంథాలయాల ద్వారా విజ్ఞానం కలుగుతుందని మాజీ గ్రంథాలయాధికారి దుగ్గిరాల ఆనంద బోస్ అన్నారు. షా గులాబ్ చంద్ ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గురువారం మూడవరోజు గ్రంథాలయాల కోసం కృషిచేసిన అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరు నాగభూషణం, వెలగా వెంకటప్పయ్య, గాడిచర్ల హరి సర్వోత్తమరావుల చిత్రపటాలకు పూలమాలలు వేసిన నివాళులర్పించారు. అనంతరం బాలబాలికలకు దేశభక్తి గీతాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పివి రాఘవాచారి, గ్రంథాలయాధికారి బేరం వెంకటరమణ, తెలుగు భాషా వికాస సమితి అధ్యక్షులు డిఆర్పి ప్రసాద్, గ్రంథాలయ సిబ్బంది టీ ప్రవల్లిక, ఆశాజ్యోతి, సునీత తదితరులు పాల్గొన్నారు.అలాగే స్థానిక రాజేంద్రనగర్ లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ రంగనాథన్, గ్రంథాలయాధికారి పి శాంతి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** మండలంలోని పమిడిముక్కల, అయిన పూర్, మేడూరు, పెనుముచ్చు, గురజాడ కపిలేశ్వరపురం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు మండల సూపర్డెంట్ కలపాల రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు బొబ్బ లావణ్య, షరీఫ్, పెనుముచ్చుల సుబ్బారావు, వెనిగళ్ళ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** చల్లపల్లి శాఖ గ్రంథాలయంలో విద్యార్థి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి స్థానం మదర్ తెరిసా, రెండవ స్థానం ఎంపియుపి పాఠశాల లక్ష్మీపురం మూడో స్థానాన్ని సన్ ఫ్లవర్ పబ్లిక్ స్కూల్ విద్యార్తులు సాధించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణ, వాసు దేవర, వరలక్ష్మి, గ్రంథాలయ అభివద్ధి కమిటీ సభ్యులు జీవి తాతారావు, లక్ష్మీపురం గ్రంథాలయ అధికారి టి రాంబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** మండలంలోని ఆత్కూరు గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో ఎంజేఎం కళాశాల విద్యార్థినులకు దిశ యాప్‌పై అవగాహన నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ శాఖ అధికారి బివి కష్ణారావు, ఎంజేఎం కళాశాల ప్రిన్సిపల్, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఉంగుటూరు గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాల పిల్లలకు గోనే సంచి ఆటలు నిర్వహించారు.ఉపాధ్యాయులు ఎం క్రాంతి, టి అనంతయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, గ్రంథపఠనం ద్వారా విషయ పరిజ్ఞానం కలు గుతుందని స్వచ్ఛంద సంస్థ సరసభారతి కార్యదర్శి మాదిరాజు శివలక్ష్మి అన్నారు. స్థానిక గ్రంథాలయంలో జరుగుతున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు పురస్కరి 0చుకుని గురువారం పాఠశాల విదార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలను ప్రారంభించారు. గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాలవేసి శివలక్ష్మి, ఎలిమెంటరీ స్కూల్ హెచ్ఎం విద్యావతి నివాళులర్పించారు. వ్యాసరచన పోటీలకు వివిధ పాఠశాలలనుండి 370మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారు, గ్రంథాలయ అధికారి బి.రమణి, ఉపాధ్యాయులు పర్యవేక్షించారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** యలమర్రు శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన వారోత్సవాల్లో 1 వ వార్డు మెంబర్ బొప్పన రంగ బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు గ్రంథాలయాలు ఉపయోగాలు అనే అంశం పైన వ్యాస రచన నిర్వహించారు. గ్రంథాలయ అధికారి పి.రవిచంద్ర , జెడ్.పి.హెచ్.ఉపాధ్యాయులు కె లీలా ప్రసాద్, హెచ్ఎం భవాని పాల్గొన్నారు . **ప్రజాశక్తి ఘంటసాల :** దిశ యాప్ వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఎస్సై కే శ్రీనివాసు తెలిపారు. గురువారం ఘంటసాల గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఎం శరత్ కుమార్ ఆధ్వర్యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసు మాట్లాడుతూ విద్యార్థులకు వారి ఫోన్లో దిశ యాప్ ను నిక్షిప్తం చేసుకోవాలన్నారు. కెవికె శాస్త్రవేత్త కే లహరి, స్థానిక వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు వెంకటేశ్వర రెడ్డి, చంద్రిక, తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు దిశ యాప్ ప్రయోజనాలు గూర్చి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. **ప్రజాశక్తి-గన్నవరం :** మనిషికి విజ్ఞానాన్ని అందించటంలో గ్రంథాలయాలే కీలకమని ఆర్థిక విశ్లేషకులు గన్నే వెంకట్రావు అన్నారు. స్థానిక గ్రేడ్-1 గ్రంథాలయంలో 56వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గురువారం గ్రంథాలయాల ఆవశ్యకత గురించి అవగాహన సదస్సు అభివద్ధి కమిటీ అధ్యక్షులు నర్రా సీతారామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గన్నే వెంకట్రావు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో గ్రంథాలయాలు ఎనలేని సేవలు అందించాయని చెప్పారు.కమిటీ సభ్యులు చిమట రామారావు, జాస్తి తాతారావు, గ్రంథాలయం ఇన్చార్జి డి.బాబూరావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్:** గ్రంథాలయాన్ని వినియోగించుకొని మంచి విజ్ఞానాన్ని పెంపొందిం చుకోవాలని విద్యార్థులకు గ్రంథాలయ అధికారి పి.స్వర్ణలతాదేవి సూచించారు. బాపులపాడు మండలం వీరవల్లి గ్రామలోని గ్రంథాలయంలో 56 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 16వ తారీకు గ్రంథాలయాల విశేష కృషి చేసి గ్రంథాలయాల నిర్మాణంలో భాగస్వాములైన డాక్టర్ ఎస్సార్ రంగనాథన్, పాతూరినా గభూషణం, అయ్యంకి వెంకటరామయ్యలను స్మరించు కుంటూ వీరవల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు హెచ్ఎం నిర్మల ఆధ్వర్యంలో గ్రంథాలయాల విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థిని విద్యార్థులు ర్యాలీ నిర్వహిం చారు. హెచ్ఎం నిర్మల, అభివద్ధి గ్రంథాలయ కమిటీ అధ్యక్షులు కోరేబోయిన బాబి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** ఆళ్లగడ్డ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో కళాశాల పాఠశాల విద్యార్థులకు వకత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాల ఉద్యమ నిర్మాత అయ్యంకి వెంకటరమణయ్య చిత్ర పటానికి ఎంఈఓ ఎన్ శివశంకరరావు పూలదండలు వేసే నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాల ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుకుంటూ సభ నిర్వహించారు. అనంతరం సామాజిక సేవలో గ్రంథాలయాల పాత్ర అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఏ వీర కుమారి, కె చంద్రశేఖర్ పాల్గొన్నారు.


అవనిగడ్డలో...


ఉంగుటూరులో..



పెదపారుపూడిలో..


గుడివాడలో...

దిశ యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి-గన్నవరం : మహిళా భద్రతకు ప్రభుత్వం దిశ చట్టం తీసుకువచ్చిందని సీఐ పి.కనకారావు అన్నారు. గురువారం గన్నవరం ఆర్టీసీ బస్టాండ్ లో దిశ చట్టంపై యువతలకు అవగాహన కార్యక్రమం జరిపారు. సందర్భంగా కనకారావు మాట్లాడుతూ.. మహిళ భద్రత కల్పించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దిశా యాప్ ను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ యాప్ ల ద్వారా మహిళలకు తక్షణ సాయం, రక్షణ లభిస్తుంది అన్నారు. దిశా యాప్ మన ఫోన్లో ఉంటే మనం ఏ పరిస్థితుల్లో ఉన్న, అర్ధరాత్రి అపరాత్రైన పోలీసువారి సహాయం మీ వెంట వెంటనే ఉంటుందని ధైర్యంగా ఉండొచ్చు అన్నారు. అత్యవసర పరిస్థితి లో ఈ యాప్ ని ఉపయోగించడం ద్వారా మన దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కు మన సమస్య చేరుతుందని, అక్కడి నుండి పోలీసుల ద్వారాలత మన తక్షణ సాయం అందుతుందన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** దిశా యాప్ మెగా డ్రైవ్‌లో భాగంగా పెదపారుపూడి మండలంలో పలు ప్రాంతాలలో ప్రయాణికులకు, విద్యార్థులకు,పాదచారులకు దిశా యాప్ ప్రాధాన్యతను ఎస్.ఐ నాగ కల్యాణి వివరించారు. స్మార్ట్ ఫోన్ కలిగిన ఉన్న ప్రతి ఒక్కరు దిశా యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** ఎస్పీ పి.జాషువా ఆదేశాల మేరకు, గుడివాడ డిఎస్పీ శ్రీకాంత్ సమక్షంలో, ప్రజలకు దిశ యాప్ డౌన్‌లోడ్ పై స్పెషల్ డ్రైవ్ గురువారం నిర్వహించడం జరిగింది. ఈ డ్రైవ్‌లో గుడివాడ రూరల్ సర్కిల్ పరిధిలోని పబ్లిక్ మొబైల్‌లలో 1500 దిశ యాప్‌లను, అలాగే గుడివాడ 1వ, 2వ పట్టణ పోలీస్ స్టేషన్లో పరిధిలోని ప్రాంతాల్లో 1500 యాప్‌లు డౌన్‌లోడ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ డ్రైవ్‌లో గుడివాడ 2 పట్టణ, తాలూకా సిఐలు బి.తులసీధర్, కె ఏసుబాబు, గుడివాడ 1టౌన్ , గుడివాడ తాలూకా, నందివాడ ఎస్‌ఐలు గౌతం, ఎస్ఎల్ఎన్ మూర్తి, పి.శిరీషలు పాల్గొన్నారు.

మహిళలకు ఉచితంగా చిత్ర ప్రదర్శన

ప్రజాశక్తి-కోడూరు : గత 20 సంవత్సరాలుగా అవనిగడ్డ నియోజకవర్గంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలందరి ఆదరాభిమానాలు పొందుతున్న స్వచ్ఛంద సేవా సంస్థ లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ అవనిగడ్డ నియోజకవర్గం లోని పలు మండలాల్లో విద్యార్థుల కొరకు ఉచితంగా పలుమార్లు సందేశాత్మకమైన సినిమాలను ప్రజలకు చూపించారు. స్పైడర్మ్యాన్ - 2, మేము, క్రిష్ - 3, జురాసిక్ వరల్డ్, దంగల్, ఓం నమో వేంకటేశాయ, ఘాజీ, ఖైదీ నెం 150, అంతరిక్షం లాంటి వినోదాత్మక, సందేశాత్మక మరియు స్ఫూర్తిదాయకమైన చిత్రాలు ఉచితంగా ప్రదర్శించారు. ప్రస్తుతం 10వ చిత్రంగా ఆడపిల్లలకు ధైర్యం కల్పించి తమ కాళ్ళమీద తామే నిలబడే స్థాయిలో పెంచాలనే అని సందేశం ఇచ్చిన భగవంత్ కేసరి చిత్రాన్ని ఈనెల 24, 25, 26, 27,28 తేదీలలో కోడూరులోని శ్రీలక్ష్మి థియేటర్లో మహిళల కోసం ఉచితంగా ప్రదర్శిస్తామని లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ అధ్య క్షులు పూతబోయిన అయ్యప్ప స్వామి తెలిపారు. ఈ సినిమా టిక్కెట్స్ కోసం కోడూరు లోని లక్ష్మీనారాయణ మెడికల్,జనరల్ స్టోర్స్, దానాశక్తి ఆర్యవైశ్య కళ్యాణ మండపము దగ్గర అందుబాటులో ఉన్నాయన్నారు.

అన్నప్రసాదం పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము మండలంలోని కవుతరం గ్రామంలోని గౌతమేశ్వరస్వామి వారి దేవస్థానంలో గురువారం ఏర్పాటుచేసిన సామూహిక అయ్యప్ప స్వామి ఇరుముడి మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్న సంతర్పణ కార్యక్రమంలో రాము పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు కొల్లి నాంజి , చాపరాల రాజా నివాస గహాలకు వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మలిపెద్ది సుబ్రహ్మణ్యం చౌదరి, కొల్లి నాంజి , చాపరాల రాజా ,కంచర్ల ప్రకాష్, వీరంకి బుజ్జి, చిట్టి బొమ్మ రాజు ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి, జనసేన సంయుక్త సమావేశాలు


మచిలీపట్నంలో...


గుడ్లవల్లేరులో మాట్లాడుతున్న రావి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండల జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులతో గుడివాడ నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ రావి వెంకటేశ్వరరావు గురువారం వడ్లమన్నాడు లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేలా మండల నాయకత్వం గ్రామ నాయకత్వం కలిసి పనిచేయాలని రావి కోరారు. శుక్రవారం నుండి స్థానిక సమస్యలపై రెండు పార్టీలు ఉమ్మడి పోరు నిర్వహించినట్టు ఇరు పార్టీల నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శాయన పుష్పవతి, వడ్లమన్నాడు గ్రామ పార్టీ అధ్యక్షులు పెన్నేరు రమేష్ బాబు, గుడ్లవల్లేరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట చిన్నారి, జనసేన జిల్లా కార్యదర్శి పేర్ని జగన్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ :** జనసేన, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఆత్మీయ సమావేశం గురువారం మచిలీపట్నం ఆర్. కె .ప్యారడైస్ లో నిర్వహించారు.ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, జనసేన పార్టీ బందరు నియోజకవర్గ ఇంచార్జ్ బండి రామకృష్ణ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ జనసేన, తెలుగుదేశం పార్టీ గతంలో వేరువేరుగా పోటీ చేయటం వల్లే అధికారం కోల్పోయామని అన్నారు. జనసేన పార్టీ నాయకులు లంకిశెట్టి బాలాజీ,గడ్డం రాజు, గళ్ళ తిమోతి. తెలుగుదేశం పార్టీ నాయకులు కొనకల జగన్నాథరావు బులయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, గొర్రెపాటి గోపీచంద్, వంకా వెంకటేశ్వరరావు, గోపు. సత్యనారాయణ, పి వి ఫణి కుమార్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. **ప్రజాశక్తి-గన్నవరం :** వచ్చే ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగుం వేయడం కోసం టిడిపి జనసేన సమన్వయంతో పనిచేసే ముందుకు సాగాలని పార్టీ నియోజకవర్గ నాయకులు ఆకాంక్షించారు. గన్నవరం నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యార్లగడ్డ వెంకట్రావుగారు మరియు జనసేన పార్టీ ఇంచార్జ్ చలమలశెట్టి రమేశ్ బాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం-జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం గన్నవరం మండలం దావాజి గూడెం ఎస్‌విఆర్ కళ్యాణ మండపం నందు గురువారం జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో రాబోయే కాలంలో టిడిపి-జనసేన కలిసి చేయబోయే కార్యక్రమాలపై చర్చించారు. టిడిపి, జనసేన పార్టీలు నియోజకవర్గంలో చాలా బలంగా ఉన్నాయని, అందరినీ సమన్వయం చేసుకొని ఏకతాటిపైకిది తీసుకువస్తే గన్నవరంలో విజయం ఖాయమన్నారు. జనసేన పార్టీ నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** మండల కేంద్రమైన మోపిదేవి లో జనసేన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధన్ రావు మోపిదేవి మండల జనసేన పార్టీ అధ్యక్షులు పూషడుపు రత్న గోపాల్ నేతత్వం వహించగా అన్ని వర్గాల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పెదకళ్ళేపల్లి గ్రామం నుంచి అరజా కిరణ్ కాంత్, నరేష్ రంగారావు, ఎంపీపీ రావి దుర్గావాని, సిడిసి చైర్మన్ రావి నాగేశ్వరావు పాల్గొన్నారు

సేంద్రీయ వ్యవసాయమే పర్యావరణానికి మేలు

కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ కార్యదర్శి కోనేరు శివకాంచన లత

ప్రజాశక్తి-వన్‌టౌన్: సేంద్రియ వ్యవసాయంతో ప్రకతి సిద్ధమైన పర్యావరణాన్ని కాపాడవచ్చునని కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ కార్యదర్శి కోనేరు శివకాంచన లత అన్నారు. స్థానిక కెబిఎన్ కళాశాలలో ఏర్పాటు చేసిన సేంద్రియ వ్యవసాయం క్షేత్రాన్ని ఆమె గురువారం లాంచనంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సేంద్రీయ వ్యవసాయ, మిద్దె తోటల అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆమె సేంద్రియ వవ్యసాయం గురించి వివరించారు. జీవాధారిత వ్యవసాయంగా సేంద్రియ వ్యవసాయాన్ని వర్ణించవచ్చునని అన్నారు. సేంద్రియ వ్యవసాయం జీవుల వైవిధ్యాన్ని, సూక్ష్మ జీవుల వివిధ దశలను, పనితనాన్ని వద్ధి పరుస్తుందన్నిరు. ముఖ్యంగా ప్రాంతీయంగా లభించే వనరులతో వ్యవసాయం చేయడానికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ , హానికర రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించే విదంగా సేద్యాన్ని చేయాలన్నారు. సేంద్రీయ వ్యవసాయం పెట్టుబడి లేని వ్యవసాయమన్నారు. సేంద్రీయ వ్యవసాయం పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాలన్నారు. భారతదేశంలో క్రీస్తు పూర్వం నుండి బ్రిటీషు పాలన వరకూ సేంద్రియ వ్యవసాయన్నే రైతులు నమ్ముకున్నారని గుర్తు చేశారు. దీంతో మూడు నాలుగు దశాబ్దాలపాటూ ప్రకతి వ్యవసాయం మరుగున పడి రసాయన వ్యవసాయం వెలుగులోకి వచ్చిందన్నారు. ఇప్పటికైనా రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లడం


కెబిఎన్ కళాశాలలో సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రారంభిస్తున్న కోనేరు శివకాంచనలత

శుభపరిణామమని అన్నారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ తూనుగుంట్ల శ్రీనివాస్ కళాశాలలోని అర ఎకరా స్థలాన్ని సేంద్రియ వ్యవసాయం చేయడానికి కేటాయించారని ఈ సందర్భంగా వారిని అభినందించారు. కెబిఎన్ కళాశాల ప్రిన్సిపల్ నారాయణరావు మాట్లాడుతూ గహిణులు మిద్దె తోటల పట్ల అవగాహన పెంచుకోవడం వలన కుటుంబ ఖర్చులు తగ్గడంతో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందన్నారు. గహిణులు ఖాళీ సమయాల్లో రోజుకు ఒక గంట లేదా రెండు గంటలు సమయాన్ని కేటాయించుకుని ఇంటిపైన ఉన్న టెర్రాస్ పైన ప్లాస్టిక్ బక్కెట్లు, కవర్లు ఉపయోగించి ఇప్పటికే పలువరు గహిణులు మిద్దె తోటలను విజయవంతంగా సాగు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. వన్ ఎర్త్ వన్ లైఫ్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఈ. లీలాకుమారి, శ్యాంప్రసాద్ , సురేష్, విజయ్, రవి లు సేంద్రియ వ్యవసాయం, మిద్దె తోటల నిర్వహణ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్‌లు పిఎల్.రమేష్, డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, బోటనీ విభాగాధిపతి అలీబాష తదితరులు పాల్గొని అవగాహనా సదస్సును నిర్వహించడానికి అవకాశాన్ని, వసతులను కల్పించినందుకు గాను కెబిఎన్ కళాశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.


సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వెలంపల్లి

వైసిపి హయాంలోనే ప్రజలకు లబ్ధి : వెలంపల్లి

ప్రజాశక్తి-భవానీపురం: ప్రజలకు మంచి చేసేందుకు జగనన్న కావాలని పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం పశ్చిమ నియోజకవర్గంలో 34, 37, 38 డివిజన్లలో జరిగిన ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాల్లో వెలంపల్లి ముఖ్య అతిథిగా విచ్చేసి సచివాలయంలో అమర్చిన పేదలకు చేకూర్చిన లబ్దిని వివరించే బోర్డును ఆవిష్కరించి, సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన జండా దిమ్మను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక పెద్దలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ జగనన్న చేసిన మంచిని ప్రజలకు తెలిపేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. గతంలో చంద్రబాబు ఇచ్చిన 600 హామీలలో 60 హామీలు కూడా అమలు చెయ్యలేదన్నారు.నేడు జగనన్న ఇచ్చిన హామీలు అన్ని అమలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ బండి పుణ్యశీల రాజ్ కుమార్, 37వ డివిజన్ కార్పొరేటర్ మండేపూడి చటర్జీ, షేక్ రహమతున్నిసా, మనోజ్ కొఠారి, తనుబుద్ది చంద్రశేఖర రెడ్డి, యశోధర్, కేసరి కష్ణారెడ్డి, గ్రంధిబుజ్జి, మాబు, వంశీ జిలానీ, బొమ్ము మధు, కల్వకోల్లు దుర్గారావు, సయ్యద్ అతీక్ పాల్గొన్నారు.

31 వేల మందికి ఇళ్లస్థలాలు పంపిణీ

పశ్చిమ నియోజకవర్గంలో 31వేల మందికి ఇళ్లస్థలాలు ఇవ్వడం జరిగిందని పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు చెప్పారు. గురువారం స్థానిక 39వ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో వెలంపల్లి శ్రీనివాసరావు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకొన్నారు. డివిజన్‌లో జరగాల్సిన అభివద్ది పనుల గురించి అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో నూతనంగా 11 ట్యాంకులు నిర్మాణానికి కషి చేశామన్నారు. గతంలో కంటే ఇప్పుడు అభివద్ది చేస్తున్నామన్నారు. అలాగే 39వ డివిజన్ అభివద్ది కొరకు అన్ని సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు, స్థానిక 39వ డివిజన్ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ,కొత్తమాసు వెంకట పిచ్చయ్య, ఏలూరు వెంకన్న, జూలూరి నాగభూషణం, డివి. రెడ్డి, బోండా సాంబశివరావు, పి.భాస్కర్, ఆర్.వెంకట్, ముంతాజ్ బేగం, నాగమణి, కటన్ కరిముల్లా, కరిం, రేలంగి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

సిఎస్‌సి అకాడమీతో 'ఎంవిఆర్' ఒప్పందం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: భారత ప్రభుత్వ సంస్థ సిఎస్‌సి అకాడమి (మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ)తో ఎంవిఆర్ కళాశాల అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు తెలిపారు. ఈసందర్భంగా నగరంలోని సంస్థ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ముత్తవరపు శ్రీనివాస్‌బాబు, సిఎస్‌సి అకాడమి సంస్థ ప్రతినిధులతో అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేసినట్లు తెలిపారు. దీని వలన విద్యార్థులు నూతన సాంకేతికత అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి వెళ్లడానికి ఇది మంచి అవకాశమన్నారు.



అక్షరాస్యతపై అవగాహన

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

కోటక్ మ్యూచువల్ ఫండ్ సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) భాగస్వామ్యంతో ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులకు ఆర్థిక అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కోటక్ మ్యూచువల్ ఫండ్ మార్కెటింగ్ హెడ్ కింజల్ షా తెలిపారు. నగరంలోని వివిధ పాఠశాలల్లో అవగాహనా కార్యక్రమాన్ని గురువారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక అవగాహనతో పాటు విద్య, అక్షరాస్యత తదితర అంశాలపై అవగాహన కలిగించే విధంగా ఈకార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో 1050 మందికిపైగా సిబిఎస్ఇ ఉపాధ్యాయులుక శిక్షణ అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. సీఖో పైసో కి భాషా అనే కార్యక్రమం రూపకల్పన చేసి విస్తృతంగా తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. కొత్త తరాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తారని తాము భావిస్తున్నామని అందుకే ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసిట్లు తెలిపారు.

కొండ ప్రాంతాల అభివృద్ధికి కృషి : రత్నకుమారి

ప్రజాశక్తి-భవానీపురం: స్థానిక 44 డివిజన్ కొండ ప్రాంతంలో మెట్లు, డ్రైన్లు, రోడ్ల సమగ్ర అభివద్ధికి అహర్నిశం కృషి చేస్తున్నట్లు 44 డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి చెప్పారు. గురువారం 44వ డివిజన్లోని నాలుగు స్తంభాల సెంటర్ ఆర్సీఎం చర్చి వద్ద ఐదు లక్షల రూపాయల వ్యయంతో డ్రెయిన్లు ,మెట్ల రిపేర్ నిర్మాణపనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ



సందర్భంగా కార్పొరేటర్ రత్నకుమారి మాట్లాడుతూ డివిజన్ ప్రజలు తమ దష్టికి తీసుకువచ్చిన సమస్యలు పరిష్కారానికి నిరంతరం చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.. డివిజన్ మొత్తాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వివరించారు. వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైలవరపు దుర్గారావు మాట్లాడుతూ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు మార్గదర్శకత్వంలో పశ్చిమ నియోజకవర్గం అభివద్ధి చక్కగా జరుగుతోందని అన్నారు. లేబర్ కాలనీ గ్రౌండ్స్ లో స్టేడియం నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వీరంకి సత్యనారాయణ, కుంభ జొజ్జి, ఏ.జి.యల్ నారాయణ, కారంపూడి రఘు,గుంజ కొండలరావు,అద్దేపల్లి సత్యనారాయణ,దుర్గారెడ్డి, ప్రసన్న స్నేహలత,సెక్రెటరీ హర్షిత, కాంట్రాక్టర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.



చినజియర్‌ను కలిసిన దుర్గగుడి ఇఒ

ప్రజాశక్తి-వన్‌టౌన్

దుర్గగుడి ఇఒ కెఎస్ రామరావు సీతానగరంలోని శ్రీ చిన్నజీయర్ స్వామివారి ఆశ్రమం నందు శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారిని మర్యాదపూర్వకముగా కలిశారు. అమ్మవారి ప్రసాదం, పండ్లు అందజేశారు. అనంతరం పలు సనాతన, హిందూ ధర్మ ప్రచారం, దేవాలయం అభివద్ధి, దేవస్థానం నందు జరుగుచున్న పలు కార్యక్రమాలు మరియు పలు ధార్మిక విషయములు చర్చించారు. స్వామీజీ వారు ఆలయం నందు కార్యనిర్వాహణాధికారి వారు చేపడుతున్న పలు కార్యక్రమాల గురించి ప్రశంసించారు.

17 నుంచి గొల్లపూడిలో అన్నదానం

ప్రజాశక్తి-వన్‌టౌన్

తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటి అయ్యప్ప ఆలయమైన గొల్లపూడి శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం సన్నిధిలో ఈ నెల 17వ తేదీ నుంచి కార్తీక మాసోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ పాలకవర్గ అధ్యక్షులు గెల్లి మోహనరావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఈ నెల 17 నుంచి జనవరి 14వ తేదీ వరకూ అయ్యప్ప, భవానీదీక్షాదారులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. మధ్యాహ్నం 12 నుంచి రెండు గంటల వరకూ దీక్షదారులు ఎంతమంది వచ్చినా అందరికీ ఉచితంగా స్వామి వారి అన్నప్రసాదాన్ని అందిస్తామన్నారు. దాతలు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావచ్చని చెప్పారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు పిఆర్‌సి పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు గతంలో పిఆర్‌సి ఉన్న ఉద్యోగులకు పిఆర్‌సిని పునరుద్ధరించాలని ఎపి కాంట్రాక్ట్ అండ్ అవుట్‌సోర్సింగ్ సర్వీసెస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు లంకా మణికాంత్ అన్నారు. నగరంలోని హనుమంతరాయ గ్రంథాలయం నందు ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ సర్వీసెస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం గురువారం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పిఆర్సీ పునరుద్ధరించాలని కోరుతూ జీవో నెంబర్ 27ను సవరించి మరలా పిఆర్సీ వచ్చే విధంగా జీవో నెంబర్ 167 ఇచ్చారన్నారు. ఈజివో ఇచ్చి సుమారు రెండున్నర మాసాలు అయినా అమలుకు నోచుకోలేదని అన్నారు. జీవో నెంబర్ 167 ఉత్తర్వులు ప్రకారం పిఆర్సీని పునరుద్ధరించే విధంగా ప్రభుత్వానికి విన్నవించాల్సింగా ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం విడుదల చేసిన జివో నెంబర్



మాట్లాడుతున్న అసోసియేషన్ అధ్యక్షులు లంకా మణికాంత్

114 వెంటనే అమలుపరచి అర్హత కలిగిన కాంట్రాక్టు ఉద్యోగులకు చేసిన వాగ్దానం అమలు చేయాలన్నారు. అలాగే 2014 తరువాత జాయిన్ అయిన ఉద్యోగులకు టైం బాండ్ ప్రకటించి ఆటైంలో రెగ్యులర్ అయ్యే విధంగా ఆర్డర్‌లో పొందుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు శ్రీరామ్ రమేష్, గిరి, వేణు పలువురు పాల్గొన్నారు.